





www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 19 మంగళవారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 335
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా

- ముంబై జీఎస్‌బీ గణేశుడికి 474 కోట్ల బీమా
- బంగారం, వెండి ధరల పెరుగుదలే కారణం
- 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు
- సిబ్బంది, వాలంటీర్లకు 375 కోట్ల ప్రమాద బీమా
- భక్తులు, మండప రక్షణకు 30 కోట్ల కవరేజీ



ముంబై-నవభూమిబ్యూరో


దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించిం ది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.బంగారం ధరలే కారణం:ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

**విభాగాల వారీగా బీమా వివరాలు**

ఈ మొత్తం రూ.474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లు. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ.30కోట్ల కవరేజీని తీసుకున్నారు.

## ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

- రాధాకృష్ణన్ ఎంపిక వెనుక ఎన్డీయే వ్యూహం
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై బీజేపీ దృష్టి
- డీఎంకే సపోర్ట్ కోసం ఎన్డీయే వ్యూహం
- జగ్దీప్ ధన్‌ఖడ్ తర్వాత రాధాకృష్ణన్ ఎంపిక ప్రత్యేకత
- ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్‌గ్రౌండ్ - కీలక కారణం
- కోయంబత్తూరు రాజకీయాల్లో రాధాకృష్ణన్ ప్రయాణం
- ఓబీసీ గౌండర్ కమ్యూనిటీపై బీజేపీ లెక్కలు
- డీఎంకే సపోర్ట్ లేకుంటే రాజకీయ లాభాలు
- 'వాజ్‌పేయి ఆఫ్ కోయంబత్తూరు'గా రాధాకృష్ణన్ ఇమేజ్



న్యూదిల్లీ-నవభూమి ప్రతినిధి

న్యూఢిల్లీ: కేంద్రంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి సుదీర్ఘ కసరత్తు చేసి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టింది. ఏకాభిప్రాయ సాధనతో రాధాకృష్ణన్‌ను పోటీ లేకుండా ఉపరాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టేందుకు విపక్షాలు కలిసిరావాలంటూ పిలుపునిచ్చింది. అందుకు పావులు కూడా కదుపుతోంది. తమిళనాడుకు చెందిన సీనియర్

## పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన సీఎం

- పాపన్నగౌడ్ కోటను లీజుకు ఇచ్చిన గత ప్రభుత్వాలపై రేవంత్ విమర్శ
- ట్యాంక్‌బండ్ వద్ద పాపన్న విగ్రహానికి సీఎం శంకుస్థాపన
- బహుజనుల సామ్రాజ్యానికి ప్రతీకగా నిలిచిన పాపన్నగౌడ్
- చారిత్రక కోటలను పునరుద్ధరించే నిర్ణయం
- బీసీలకు 42% రిజర్వేషన్ల హామీపై రాహుల్ గాంధీ ప్రస్తావన
- కులగణన సర్వేలో తప్పులు ఉంటే చూపాలని సవాల్ విసిరిన సీఎం
- గాంధీ కుటుంబం త్యాగాలు, దేశానికి చేసిన సేవలు గుర్తు చేసిన సీఎం
- రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను వాడవద్దని హెచ్చరిక
- రిజర్వేషన్ల పెంపు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని విమర్శ



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లా లోని ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలిపేం దుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిం చారు.బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపిం చారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడా లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలి పారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుం బం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానిం చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలా శాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజ కీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు.రాజకీయ ప్రయోజ నాల కోసం కులగణనను తప్పుపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దీనిని తప్పుపడితే బహుజనులకు వం దేళ్ల వరకు న్యాయం జరగదని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వే షన్లను కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కలిపితే రిజర్వేషన్లు 70 శాతానికి చేరుకుం టాయని అన్నారు. కానీ గత ప్రభుత్వం తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా చట్టం చేసిందని ఆరోపిం చారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివకు ఛాన్స్

- ఉపరాష్ట్రపతి ఎన్నికలపై విపక్షాల్లో హడావిడి
- ఎన్డీయే వ్యూహానికి ప్రతిస్పందనగా ఇండియా కూటమి సన్నాహాలు
- డీఎంకే రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరు బలంగా వినిపిస్తోంది
- 2 కూటముల కేంద్రబిందువుగా మారిన తమిళనాడు



## సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ హైకోర్టు షాక్

- సబితా, కృపానందానికి నోటీసులు
- సీబీఐ అప్పీల్ హైకోర్టులో
- జస్టిస్ తప్పుకుని, కొత్త జడ్జి రాక
- మైనింగ్ లీజులపై ఆరోపణలు
- 29 లక్షల టన్నుల అక్రమ రవాణా
- మంత్రిగా సబితా ఆమోదం
- సాక్ష్యాలు పరిగణనలోకి తీసుకోలేదని సీబీఐ



హైదరాబాద్-నవభూమిబ్యూరో


తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నోటీస్ జారీ చేసింది. అప్పుడు గనుశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డితో పాటు.. పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంకు కూడా నోటీసులు వచ్చాయి. వీరు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరిద్దరిని నిర్దోషులుగా ప్రకటిస్తూ మే 6వ తేదీన నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు ఇవ్వగా.. దీనిని సవాల్ చేస్తూ సీబీఐ.. హైకోర్టులో అప్పీలు చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఓబుళాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , మాజీ ఐఏఎస్ అధికారి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ మే నెలలో నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై సీబీఐ హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. ఈ కేసులో వీరిద్దరికి శిక్ష విధించాలని సీబీఐ తన పిటిషన్‌లో కోరింది. ఆసక్తికరంగా.. ఈ కేసు విచారణ నుంచి జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి తప్పుకున్నారు. గతంలో నిందితుల్లో ఒకరి తరపున తాను వాదనలు వినిపించినందున ఈ కేసును విచారించలేనని ఆయన తెలిపారు. ఇప్పుడు మరో న్యాయమూర్తి ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు.

**మంత్రిగా అనుమతులు..**

అంతరగంగమ్మ కొండల్లో మైనింగ్ లీజులు కట్టబెట్టడంలో సబితా

## కూకట్‌పల్లిలో దారుణం

- 12 ఏళ్ల బాలిక దారుణ హత్య..
- కూకట్‌పల్లిలో విషాదం
- ఇంట్లో ఒంటరిగా ఉన్న సహస్ర
- శరీరంపై కత్తిపోట్లు
- పగతో హత్య అనుమానం
- సీసీ కెమెరాలో నిందితుడు



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఒక బిడ్డ మరణం ఏ తల్లిదండ్రులకైనా తీరని శోకాన్ని మిగులుస్తుంది. అనుకోని ప్రమాదాలు సంభవించిన ప్పుడు ప్రాణాలు కోల్పోతే ఆ బాధను వర్ణించడం ఎవరి వల్లా కాదు. ఇక ఎవరో తెలియని వ్యక్తులు ఇంటిలోకి వచ్చి తమ కళ్లెదుటే అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని కత్తితో పొడిచి చంపితే.. ఆ తల్లిదండ్రుల గుండె ఎంత తల్లడిల్లుతుందో ఊహించడం కూడా కష్టమే. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన.. ప్రతీ ఒక్కరినీ కంటతడి పెట్టిస్తోంది. నేరం చేసిన వాడిని తమకు అప్పగించండి అంటూ పోలీసులను ఆ ప్రాంత వాసులు వేడుకుంటున్నారు. అసలు ఏం జరిగిందంటే.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సోమవారం జరిగిన ఈ విషాదకర ఘటన కలకలం రేపింది. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు తమ ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నారు. వెంకటేష్ బైక్ మెకానిక్, రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఉదయం తమ పనులకు వెళ్ళిన తర్వాత.. వారి 12 ఏళ్ల కూతురు సహస్ర ఇంటి వద్ద ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంటికి వచ్చిన తండ్రి, తన కూతురు ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉండటం చూసి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నాయి. ఈ దారుణాన్ని చూసి తల్లిదండ్రులు హృదయ విదారకంగా రోదించారు. తమ అమాయకపు కూతురిని అత్యంత పాశవికంగా హత్య చేసినవారు మనుషులేనా అని

## ఏపీలో నూతన బార్ పాలసీ

- ఏపీలో కొత్త బార్ పాలసీ అమలు: ఎక్సైజ్ కమిషనర్ ప్రకటన
- రాష్ట్రవ్యాప్తంగా 840 బారు- 10% కల్లు గీత కులస్థులకు రిజర్వేషన్
- రెస్టారెంట్ లైసెన్స్ నిబంధన సడలింపు - 15 రోజుల్లో ఏర్పాటు అవకాశం
- బార్ల పని వేళలు ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు పొడిగింపు
- జనాభా ఆధారంగా లైసెన్స్ ఫీజుల రేట్లు
- ప్రతి సంవత్సరం 10% లైసెన్స్ ఫీజుల పెంపు
- లైసెన్స్ ఫీజు ఆరు విడతల్లో చెల్లింపు



అమరావతి-నవభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీనిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని వెల్లడించారు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్.50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.గతంలో కేటగిరీలను బట్టి రూ.7.5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉండేదని గుర్తుచేశారు. ఒక్కో బార్‌కి 27 దరఖాస్తులు గతంలోనే వచ్చాయని.. కొన్ని బార్‌లకు 131 దరఖాస్తులు వచ్చాయని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల మద్యం

## రాజకీయాల్లోకి రావడం దేవుని సంకల్పమే

- హీరో సుమన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



## వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్..

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి



## రామంతపూర్ ఘటనలో మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రామంతపూర్ ఘనటలో మృతిచెందిన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిం ది. రామంతపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని రోడ్డుపక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు.ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న 9 మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెంద గా.. నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారిని హుటా హుటిన ఆస్పత్రికి తరలించగా.. చికిత్సపొందుతూ మరొకరు మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో బాధిత కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. మరోవైపు కృష్ణాష్టమి వేళ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో హిందు ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

## కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

- ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని విజ్ఞప్తి
- ఇటీవల ఏపీ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన
- వివరాలను మంత్రికి తెలియజేసిన లోకేశ్
- ఏపీ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరణ



అమరావతి-నవభూమి ప్రతినిధి

ఏపీ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈ రోజు కేంద్ర విదేశాంగశాఖ మంత్రితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో

## ఏపీలో భారీ వర్షాలు


- మంత్రులు అనగాని, గొట్టిపాటి కీలక ఆదేశాలు
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రులు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశాలు
- 5 రోజుల పాటు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచన
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం
- ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా



అమరావతి-నవభూమి ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ వేర్వేరుగా సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.వర్షాల కారణంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాలతో పాటు

## దివంగత నటుడు కోటా శ్రీనివాసరావు ఇంట్లో మరో విషాదం..



**హైదరాబాద్-నవభూమి:** దివంగత నటుడు కోట శ్రీనివాసరావు సతీమణి కోట రుక్మిణి హఠాన్మరణం చెందారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందినట్టు సమాచారం. ఇటీవలే కోట శ్రీనివాసరావు చనిపోవడంతో అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించినట్టు తెలుస్తోంది. రుక్మిణి వయస్సు 75 సంవత్సరాలు. ఈ(సోమవారం) మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రుక్మిణి కన్నుమూశారు. ఈ మేరకు కుటుంబసభ్యులు అధికారికంగా ప్రకటించారు.ఇలా ఉండగా దివంగత నటుడు కోట శ్రీనివాసరావు(83) జులై 13 ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం స్మశానవాటికలో కోట అంత్యక్రియలు జరిగాయి.1942 జులై 10వ తేదీన కృష్ణా జిల్లా కంకిపాడులో కోట జన్మించారు. 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో ఆయన సినిమాల్లో అరంగేట్రం చేశారు. 750కి పైగా సినిమాల్లో కోట శ్రీనివాసరావు నటించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలోనూ నటించారు. ప్రతిఘటన సినిమాతో విలన్‌గా మంచి గుర్తింపు పొందారు. 2015లో కోట శ్రీనివాసరావు పద్మశ్రీ అవార్డు సైతం అందుకున్నారు. కోట 9 నంది అవార్డులు, సైమా అవార్డు అందుకున్నారు. కాగా, ఇప్పుడు కోట భార్య కూడా తనువు చాలించడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## నవ వార్త




## రాజకీయాల్లోకి రావడం దేవుని సంకల్పమే.. హీరో సుమన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**తిరువూరు-నవభూమి :** రాజకీయం వేరు.. సినీరంగం వేరని ప్రముఖ సినీ హీరో సుమన్ వ్యాఖ్యానించారు. తాను దాదాపు 800 సినిమాల్లో నటించానని గుర్తుచేశారు. స్వయం కృషితోనే సినిమా రంగంలోపైకి వచ్చానని ఉద్ఘాటించారు. తనపై చూపిస్తున్న అభిమానుల ఆదరణ మరువలేనిదని సుమన్ పేర్కొన్నారు. సోమవారం తిరువూరు బైపాస్ రోడ్ 'జంక్షన్ వద్ద బీసీ సంఘాలు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తిరువూరులో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషదాయకమని చెప్పుకొచ్చారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, బీసీ, గౌడ సంఘాల ఆధ్వర్యంలో మహనీయులను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తనతో ఆవిష్కరణ గావించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను కన్నా తల్లిదండ్రుల గొప్పతనం తర్వాత కులం కూడా ఎంతో గొప్పదని, గౌడ కులంలో పుట్టడం కూడా తన అదృష్టమని ఉద్ఘాటించారు సినీ హీరో సుమన్.తెలుగు రాష్ట్రాల్లో బీసీ కులాలు పెద్ద ఎత్తున ఉన్నాయని.. వారికి సామాజిక న్యాయం, రాజకీయ, ప్రభుత్వ పరంగా బీసీలకు న్యాయం జరగాలని సుమన్ ఆకాంక్షించారు. బీసీ కులాల్లో పుట్టిన యువత ఉన్నత చదువులు చదివి సామాజింగా, ఆర్థికంగా ఎదగాలని సుమన్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రాజకీయాల్లోకి రావడం ఆ దేవుని దయ అని.. హీరోగా ఎదగటానికి కూడా దైవ సంకల్పమే కారణమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రావటానికి ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. దైవ సంకల్పం ఉంటే తప్పకుండా రాజకీయాల్లోకి వస్తానని నొక్కిచెప్పారు. ప్రస్తుతం తెలుగు, తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తున్నానని, అవి త్వరలో విడుదల కాబోతున్నాయని సినీ హీరో సుమన్ పేర్కొన్నారు.

## వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్..

**అమరావతి-నవభూమి:** దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధకృష్ణన్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని జగన్‌ను రాజ్‌నాథ్ కోరారు. అయితే గతంలో కూడా ప్రధాని ఎన్నికపై జగన్‌కు కేంద్రం నుంచి ఫోన్ వచ్చింది. అప్పుడు తన మద్దతు ప్రధాని మోదీకి తెలుపుతున్నట్లు జగన్ ప్రకటించారు.అయితే తాజా పరిణామల దృష్ట్యా.. జగన్ సపోర్ట్ బీజేపీకి ఉంటుందా..? లేదా అనేది స్పష్టత లేదు. తాజాగా ప్రధాని మోదీపై తన మాటలతో జగన్ విరుచుకుపడ్డ విషయం తెలిసిందే. ప్రభుత్వాలు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తూ.. అధికారంలోకి వస్తున్నాయని పరోక్షంగా మోదీపై విమర్శలు చేశారు జగన్. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకున్న బీజేపీకి జగన్ సపోర్ట్ చేస్తారా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా

**(1వపేజీ తరువాయి)**అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు. ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది. అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

## హైదరాబాద్‌లో దారుణం.. విద్యార్థినిపై లైంగిక వేధింపులు

**హైదరాబాద్-నవభూమి:** చందానగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థినిపై అదే ఆస్పత్రిలోని వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఆర్కే హాస్పిటల్‌లో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న ఒడిశాకు చెందిన విద్యార్థినిగా తెలుస్తోంది.హెచ్‌సీయూ విద్యార్థిని అనారోగ్య కారణాలతో చందానగర్‌లోని పీఆర్కే ఆస్పత్రిలో చేరారు. బాధిత విద్యార్థిని ప్రైవేట్ పార్ట్‌లను తాకుతూ ఆస్పత్రి వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో హెచ్‌సీయూ విద్యార్థిని ఫిర్యాదు చేశారు. అయితే, ఈ విషయాన్ని హాస్పిటల్ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది గోప్యంగా ఉంచుతున్నారు. వార్డ్ బాయ్‌ని కఠినంగా శిక్షించాలని హెచ్‌సీయూ విద్యార్థిని డిమాండ్ చేశారు. బాధితురాలికి అండగా ఉండాల్సిన పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ఏపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు

**అమరావతి-నవభూమి:**దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్టు సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్టు షరతు విధించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని సూచించింది. అలాగే చార్జిషీటు దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టవద్దని కండీషన్ పెట్టింది. కాగా, అక్రమ మైనింగ్ కేసులో 85 రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్నారు. మొత్తం ఎనిమిది కేసుల్లో ఆయనకు బెయిల్ రావడంతో రేపు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది.

## తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హైడ్రామాకు తెర..

**అనంతపురం-నవభూమి:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి హైడ్రామాకు ఎట్టకేలకు తెరపడింది. అతని స్వగ్రామం తిమ్మంపల్లికి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎట్టకేలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారెడ్డిని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కలిసి సంఘీభావం తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ పోలీసులు తనను అన్యాయంగా నిర్బంధించారని కేతిరెడ్డి చెప్పుకొచ్చారు. రేపు హైకోర్టులో వచ్చే తీర్పును బట్టి నిర్ణయం తీసుకుంటానని కేతిరెడ్డి అన్నారు.తాడిపత్రిలో కేతిరెడ్డి, జేసీ కుటుంబాల మధ్య రాజకీయ కలహాలు నువ్వా- నేనా అన్నట్లు సాగుతుంటాయి.

# ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్

**(1వపేజీ తరువాయి)**బీజేపీ నేత, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్‌ను పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు అవకాశాలను మెరుగుపరచుకునే వ్యూహాన్ని బీజేపీ అనుసరించిందనే చెప్పాలి. ముఖ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక ద్వారా తమిళనాట అధికార డీఎంకే సపోర్ట్ పొందాలని ఆశిస్తోంది. అలా కాని పక్షంలో రాజకీయంగా దీనిని ఉపయోగించుకునే అవకాశం లేకపోలేదు.ఆరోగ్య కారణాలతో రాజీనామా చేసిన జగ్దీప్ ధన్‌ఖడ్ దక్షిణాది నేత కాగా, ఉప రాష్ట్రపతిగా ఎన్డీయే ఎంపిక చేసిన రాధాకృష్ణన్ సైతం దక్షిణాదికి చెందిన వారే కావడం ఒక సామీప్యం. అందర్నీ కలుపుకొని వెళ్లే 'సాఫ్ట్ స్పోకెన్ లీడర్'గా రాధాకృష్ణన్‌కు పేరుంది. అదీకాక ఆయన పార్లమెంటుకు కొత్త కూడా కాదు. కోయంబత్తూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన బీజేపీ అభ్యర్థిగా ఐదుసార్లు పోటీ చేశారు. మొదటి రెండు సార్లు 1998, 1999లో గెలిచారు కూడా. అయితే ఆ తర్వాత 2004, 2014, 2019లో ఓటమి చవిచూశారు. నరేంద్ర మోదీ, అమిత్‌షా నిర్ణయాలు చాలామటుకు అనూహ్యంగానే ఉంటాయని చెప్పొచ్చు. ఎన్డీయే నామినాగా రాధాకృష్ణన్ ఎంపిక కూడా అలాంటిదే. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికను మహారాష్ట్ర రాజ్‌భవన్ నుంచే ఎంచుకోవాల్సి వచ్చిందనడానికి కొన్ని కారణాలు చెప్పుకోవచ్చు.మొదటిది జగ్దీప్ ధన్‌ఖడ్ తరహా వ్యక్తి రాధాకృష్ణన్ కాదు. జాట్ నేత అయిన ధన్‌ఖడ్ గతంలో కాంగ్రెస్, జనతాదళ్‌తో పనిచేశారు. రాధాకృష్ణన్ మొదట్నించి సంఘ్, బీజేపీతో కలిసి అడుగులు వేసిన వ్యక్తి. 2023లో జారా?ండ్ గవర్నర్ కాకముందు లోక్‌సభ ఎంపీగా, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడుగా పనిచేశారు. ఇప్పుడు ఆయనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎలివేట్ చేయడం వెనుక ఆర్ఎస్ఎస్ సిఫారసు ఉండే అవకాశాలను కూడా కొట్టివేయలేం. రెండవది..హిందీ బెల్ట్ పార్టీగా బీజేపీకి పేరుంది. దక్షణాది వ్యక్తిని ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా తమపై ఆ ముద్ర సరికాదని చెప్పుకునే అవకాశం బీజేపీ దక్కించుకుంది. ధన్‌ఖడ్‌కు ముందు ఎం.వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. ఆయనకు తెలుగుతో పాటు హిందీలో కూడా పూర్తి పట్టు ఉంది. త్రిభాషా విధానానికి బీజేపీ పట్టుపడుతుండటం, తమిళనాడుపై బలవంతంగా హిందీ రుద్దుతున్నారనే విమర్శల నేపథ్యంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను బీజేపీ తెరపైకి తీసుకురావడం ఆసక్తికర పరిణామం.రాధాకృష్ణన్ ఓబీసీ గౌండర్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి కావడం మూడో అంశం. ఎడప్పాడి పళనిస్వామి, కె.అన్నామలై కూడా ఇదే కమ్యూనిటీకి చెందిన వారు కావడంతో ఆ వర్గంలోనే కాకుండా పశ్చిమ తమిళనాడులో పార్టీ అవకాశాలు మరింత మెరుగుచేసుకునే ఆలోచనలో బీజేపీ ఉంది. రాధాకృష్ణన్ ఎన్నికల్లో ఓడిపోయినా కోయంబత్తూరులో ఆయన పొత్తులతో నిమిత్తం లేకుండా 30 శాతానికి పైగా ఓట్లు సాధిస్తూ వచ్చారు.రాధాకృష్ణన్‌ను ఎన్డీయే అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా డీఎంకేను కార్నర్ చేసే అవకాశం బీజేపీ చిక్కించుకుంది. తమిళ నేత కావడంతో ఇండియా కూటమి అభ్యర్థికి స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే సపోర్ట్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరం. డీఎంకే సపోర్ట్ ఇవ్వకుంటే ఎన్నికల్లో బీజేపీ దీన్ని ఒక అస్త్రంగా తీసుకునే అవకాశాలుంటాయి. రాధాకృష్ణన్‌కు 'వాజ్‌పేయి ఆఫ్ కోయంబత్తూరు'గా ఆయన అభిమానులు పిలుచుకుంటూ ఉంటారు. వీటికి తోడు ధన్‌ఖడ్‌తో పోల్చుకుంటే.. ధన్‌ఖడ్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్నప్పుడు అధికార తృణమూల్ కాంగ్రెస్‌తో అనేకసార్లు విభేదిస్తూ వచ్చారు. రాధాకృష్ణన్ గవర్నర్‌గా జారా?ండ్, మహారాష్ట్ర, తెలంగాణలో (అదనపు బాధ్యతలు) పనిచేసినప్పటికీ ఎలాంటి విభేదాలకు తావులేకుండా బాధ్యతలు నిర్వహించారు.

## కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

**అమరావతి-నవభూమి:** భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేశ్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేశ్ మంత్రి జైశంకర్‌ను కోరారు.ఏపీకి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యూఎస్ లో అక్కడి ప్రజల తలసరి ఆదాయం 70 వేల డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం 1,26,000 డాలర్లుగా ఉందన్నారు.ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్ర చర్యలు అభినందనీయమని, ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఏపీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపీ ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకా శాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టి సారించామని వివరించారు. ఏపీ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి రాష్ట్రానికి డేటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# రైతుకూలీల పిల్లలకు గుడ్‌న్యూస్..

## అగ్రివర్సిటీ కళాశాలల్లో 15 శాతం సీట్లు



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతుకూలీల పిల్లలకు తీపి కబురు చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ (అగ్రి), బీటెక్ (ఫుడ్‌టెక్నాలజీ) కోర్సులలో 15 శాతం సీట్లను వారికి ప్రత్యేక కోటా కింద కేటాయించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వ్యవసాయ కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఈ ప్రత్యేక కోటాకు ఎవరు అర్హులనే దానిపై విశ్వవిద్యాలయం ఆదివారం మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థులు 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తమ విద్యాభ్యాసంలో కనీసం నాలుగేళ్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉండాలి. ఇది ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంతో పాటు, నిజమైన అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడానికి దోహదపడుతుంది.74 ఏళ్ల వయసులో రజినీకాంత్ వర్కౌట్స్, సూపర్ స్టార్ ఫిట్‌నెస్ సీక్రెట్ ఏంటో తెలుసా

విద్యార్థి లేదా వారి తల్లిదండ్రులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండాలి. ఒకవేళ జాబ్ కార్డు లేకపోతే, కుటుంబం ఎకరం లోపు భూమిని కలిగి ఉండాలి. ఈ నిబంధన తక్కువ ఆదాయ వర్గాల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తుంది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రులు, తాతల పేరిట ఎలాంటి వ్యవసాయ భూమి ఉండరాదు. ఇది కేవలం వ్యవసాయ కూలీల పిల్లలకు మాత్రమే ఈ అవకాశం కల్పించాలనే విశ్వవిద్యాలయం లక్ష్యాన్ని స్పష్టం చేస్తుంది. ఈ నిబంధనల అమలు ద్వారా, నిజమైన రైతుకూలీల పిల్లలకు వ్యవసాయ సంబంధిత కోర్సులలో ప్రవేశం లభిస్తుందని, వారు వ్యవసాయ రంగంలో నైపుణ్యం సాధించి భవిష్యత్తులో దేశాభివృద్ధికి తోడ్పడతారని విశ్వవిద్యాలయం ఆశాభావం వ్యక్తం చేసింది.

**బీటెక్ తరగతుల ప్రారంభ గడువు పొడిగింపు**

దేశవ్యాప్తంగా బీటెక్ ప్రథమ సంవత్సరం తరగతుల ప్రారంభ తుది గడువును అఖిల భారత సాంకేతిక విద్యామండలి పొడిగించింది. గతంలో ఆగస్టు 14గా ఉన్న గడువును ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఈ నిర్ణయం విద్యార్థులకు, కళాశాలలకు మరింత వెసులుబాటు కల్పించనుంది. తెలంగాణలో ఎంసెట్ కౌన్సెలింగ్ చివరి దశ ముగియడంతో.. చాలా ఇంజనీరింగ్ కళాశాలలు సోమవారం నుంచి, మరికొన్ని కళాశాలలు ఆగస్టు 25 నుంచి ఓరియంటేషన్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి. ఇది విద్యార్థులు తమ కోర్సులకు అలవాటు పడటానికి, కళాశాల వాతావరణాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో ఎంపీసీ బైపీసీ విద్యార్థులకు చెరి సగం సీట్లు కేటాయిస్తారు. ఇప్పటివరకు ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఎంపీసీ విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయించారు. బీఫార్మసీ కళాశాలలకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%ూజ×%) ఇంకా అనుమతులు ఇవ్వలేదు. ఈ అనుమతులు వచ్చాకే బయోటెక్నాలజీ, బీఫార్మసీ సీట్లను భర్తీ చేయనున్నారు. అందువల్ల, అనేక కళాశాలలు బయోటెక్నాలజీ విద్యార్థులకు తరగతుల ప్రారంభ తేదీని తర్వాత తెలియజేస్తామని ప్రకటిస్తున్నాయి.

బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు తమ బ్రాంచీలను మార్చుకోవడానికి ఆగస్టు 18, 19వ తేదీలలో అంతర్గత స్లైడింగ్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జరుగుతుంది. బ్రాంచ్ మార్చుకున్న విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వీరికి ఆగస్టు 22 లోపు సీట్లు కేటాయించబడతాయన్నారు.

# రేపు మెగా డీఎస్సీ జాబితా

**అమరావతి-నవభూమి:** మెగా డీఎస్సీ-2025కు సంబంధించిన అభ్యర్థుల కీలక జాబితా బుధవారం విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే టెట్ మార్కుల సవరణపై పలుమార్లు అభ్యంతరాలు స్వీకరించిన పాఠశాల విద్యాశాఖ.. క్రీడల కోటాకు సంబంధించిన జాబితా కూడా రావడంతో సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాలను విడుదల చేయాలని నిర్ణయించింది. సర్టిఫికెట్ల ఎంపిక జాబితా అంటే దాదాపుగా ఉద్యోగాలు పొందిన వారి జాబితాగానే భావించాలి. 16,347 పోస్టులు భర్తీ చేస్తుండగా, అంతే సంఖ్యలో అభ్యర్థులను సర్టిఫికెట్ల పరిశీలనకు పిలవనున్నారు. వారిలో ఎవరివైనా సర్టిఫికెట్లు సక్రమంగా లేకపోతే, ఆ సంఖ్యకు సమానంగా తర్వాత మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులను పిలుస్తారు. ఇలా 16,347 మంది సర్టిఫికెట్ల పరిశీలన పూర్తిచేసిన తర్వాత ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. అయితే, బుధవారం విడుదలయ్యే సర్టిఫికెట్ల పరిశీలన జాబితాలతోనే ఎవరు ఉద్యోగాలు ఎంపికయ్యారనే విషయంపై స్పష్టత వస్తుంది. కానీ.. అధికారులు మాత్రం ఇది సర్టిఫికెట్ల పరిశీలన జాబితా మాత్రమేనని, తుది జాబితా తర్వాత విడుదల చేస్తామని చెబుతున్నారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివకు ఛాన్స్

**(1వపేజీ తరువాయి)**న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నిక వేడెక్కుతోంది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే ప్రకటించడంతో విపక్ష 'ఇండియా' కూటమి సైతం తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా డీఎంకే రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శి ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని 'ఇండియా' కూటమి భావిస్తోందని ఆ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా, ఈనెల 21వ తేదీతో నామినేషన్ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకోసం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో కూటమి ఫ్లోర్ లీడర్లు సోమవారంనాడు సమావేశమయ్యారు. కూటమి అభ్యర్థిని ఈరోజే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కూడా ఉన్నాయి.

## ఏపీలో నూతన బార్ పాలసీ

**(1వపేజీ తరువాయి)**సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని... వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయని వివరించారు. ఇవాళ(సోమవారం) నుంచి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ నెల 28వ తేదీన కలెక్టర్ లాటరీ తీసి ట్రాన్స్‌పరెంట్‌గా బార్లు కేటాయిస్తారని.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తోందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

## ఏపీలో భారీ వర్షాలు

**(1వపేజీ తరువాయి)**తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. ప్రజల ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.మరోవైపు, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కరెంట్ స్తంభాలు దెబ్బతింటే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తనకు నివేదికలు పంపాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి గట్టిగా సూచించారు.

## సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ హైకోర్టు షాక్

**(1వపేజీ తరువాయి)**ఇంద్రారెడ్డి, కృపానందంల పాత్ర ఉందని సీబీఐ తన అప్పీలులో పేర్కొంది. వీరు కీలక పాత్ర పోషించడం వల్లే ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమంగా 29.32 లక్షల టన్నుల ఖనిజాన్ని తరలించిందని సీబీఐ ఆరోపించింది. కృపానందం 2005 నవంబర్‌లో ఓఎంసీకి తాత్కాలిక లీజు మంజూరు చేశారని.. దీనికి అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఆమోదం తెలిపారని వివరించింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణియన్ స్టేట్‌మెంట్‌ను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్దోషులుగా ప్రకటించిందని సీబీఐ వాదించింది.

**బెయిల్‌పై గాలి జనార్ధన్ రెడ్డి..**సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు సబితా ఇంద్రారెడ్డి, కృపానందానికి కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీ ఖాన్, వీడీ రాజగోపాల్లకు ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానాను నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో విధించింది. అయితే.. తాజాగా గాలి జనార్దన్ రెడ్డితో పాటు మిగతా నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మరిన్ని విచారణలు, కోర్టులో జరిగే వాదనలు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయి.

## కూకట్‌పల్లిలో దారుణం

**(1వపేజీ తరువాయి)**ప్రశ్నిస్తున్నారు. తమపై కక్ష సాధింపుతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని వారు అనుమానిస్తున్నారు. ఒకవేళ తమ ఇతర పిల్లలు ఇంట్లో ఉంటే వారిని కూడా చంపేసేవారేమోనని ఆ తల్లిదండ్రులు భయపడుతున్నారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ దారుణమైన హత్య వెనుక ఎవరున్నారు, ఎందుకిలా జరిగిందనే కోణంలో కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లతో కలసి పోలీసులు ఘటనపై ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ కేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.


అయితే ఈ కేసులో ఆ బాలికపై యువకుడు లైంగిక దాడికి యత్నించినట్లు తెలుస్తోంది. బాలిక ఎదురు తిరగడంతో కత్తితో పొడిచి హత్య చేసినట్లు సమాచారం. అక్కడే రికార్డ్ అయిన సీసీ కెమెరాల్లో ఈ యువకుడి దృశ్యాలు ప్రత్యక్షం అయ్యాయి. అతడు ఆ కుటుంబానికి దగ్గరి బంధువుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

## తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లను వెల్లడించిన ఈసీ


**పట్నా-నవభూమి:** బిహార్‌లో చేపట్టిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ఈసీ బహిర్గతం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున ఓట్ల తొలగింపుపై కొద్దిరోజులుగా విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్లను ఈనెల 19 నాటికి బహిర్గతం చేసి.. 22 నాటికి ఆ నివేదికను దాఖలు చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడంతో ఈసీ అధికారులు చర్యలు చేపట్టారు. 'అన్ని పోలింగ్ బూత్‌ల వారీగా 'ఏఎస్‌డీ' (గైర్హాజరు, బదిలీ చేసిన, చనిపోయిన) ఓటర్ల పేర్లను ఈసీ ప్రచురిస్తోంది. అలాగే ఆన్‌లైన్‌లోనూ ఈ వివరాలను చూసుకోవచ్చు' అని ఎన్నికల అధికారులు తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం
19 । ఆగస్టు । 2025

## హ్యాకింగ్‌కు గురైన పద్మనాభస్వామి ఆలయ కంప్యూటర్లు



**తిరువనంతపురం-నవభూమి:** కేరళలోని శ్రీ పద్మనాభస్వామి ఆలయం సైబర్ దాడికి గురైంది. ఆలయానికి చెందిన కంప్యూటర్ వ్యవస్థ, సర్వర్ డేటాబేస్ హ్యాకైంది. ఆలయ నిర్వాహణ అధికారి.. సైబర్ పోలీసులకు ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జూన్ 13వ తేదీన హ్యాకింగ్ జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నది. టెంపుల్ ఆపరేషన్స్‌ను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో కంప్యూటర్లను హ్యాక్ చేసినట్లు పేర్కొన్నారు.కంప్యూటర్లలో స్టోర్ చేసిన కీలక సమాచారాన్ని ట్యాంపర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతర్గత వివాదాల వల్ల



హ్యాకింగ్ ఘటన జరిగి ఉంటుందని ప్రాథమిక విచారణ ద్వారా తెలుస్తోంది. అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్, గవర్నింగ్ కమిటీ సభ్యుల మధ్య వివాదం ఉన్నది. గతంలో కంప్యూటర్ సిస్టమ్స్‌ను నిర్వహించిన వ్యక్తిని తొలగించి, అతని స్థానంలో కొత్త వ్యక్తిని నియమించారు. ఆ తర్వాత అతిసున్నితమైన సమాచారం హ్యాక్ అయ్యింది.గుడికి చెందిన ఆర్థిక లావాదేవీలు, గుడి పండుగులు, బ్యాంక్ వివరాలకు చెందిన సమాచారం హ్యాక్ అయినట్లు గుర్తించారు. బదిలీ అయిన తర్వాత కూడా మాజీ ఉద్యోగి ఆలయ కంప్యూటన్ నెట్వర్క్‌ను యాక్సిస్ చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనేక మంది అధికారులు లాగిన్ అయ్యేందుకు ఇటీవల ఇబ్బందిపడ్డారు. దీంతో అనుమానం వచ్చిన వాళ్లు ఈ విషయాన్ని ఫిర్యాదు చేశారు. విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపడుతున్నారు.

## బాధితురాలిపై నుంచే ట్రక్ నడిపారు, ఎవరూ చూడట్లేదని పారిపోయారు.. కానీ ఏఐ పట్టించిందిలా..



**ముంబై- నవభూమి:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలో ఇటీవలే రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ట్రక్కు డ్రైవర్ మహిళ పైనుంచే వాహనాన్ని పోనిచ్చాడు. ప్రమాదం జరిగిన తర్వాత ట్రక్కును అక్కడే ఆపి బాధితురాలిని ఆస్పత్రికి తరలించాల్సింది పోయి ఎవరూ చూడట్లేదని పారిపోయాడు. తన వెంట కూడా ఎవరూ పడకపోయేసరికి ఇక గండం తప్పిందనుకున్నాడు. కానీ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకునేందుకు తీవ్రంగా గాలించారు. ఈక్రమంలోనే పోలీసులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ఉపయోగపడింది. 36 గంటల్లోనే నిందితుడిని పట్టించింది. అదెలాగో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.రాఖీ పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్తుండగా నాగ్‌పూర్‌లోని ఓ హైవేపై ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక ట్రక్కు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఆ ధాటికి భార్య కిందపడిపోగా.. ట్రక్ డ్రైవర్ కనికరం లేకుండా ఆమెపై నుంచే ట్రక్కును నడుపుకుంటూ వేగంగా పారిపోయాడు. ఈ ఘటన తర్వాత.. తన భార్య ప్రాణం పోవడంతో ఆ భర్త తీవ్ర దుఃఖంలో మునిగిపోయాడు. ముఖ్యంగా భార్యను అంబులెన్సు, ఇతర వాహనం ద్వారా తరలించేందుకు తన వద్ద సరిపడా డబ్బులు కూడా లేకపోవడంతో మృతదేహాన్ని బైకుపై పెట్టుకునే నడుపుకుంటూ వెళ్లాడు.

ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. వీటిని చూసిన ప్రతీ ఒక్కరూ కంటతడి పెట్టారు. ముఖ్యంగా ఈ వీడియోలు పోలీసుల కంట కూడా పడగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ముఖ్యంగా ఓ ట్రక్కు ఆమెను ఢీకొన్నట్లు భర్త చెప్పాడు. అది ఎరుపు రంగులో ఉంటుందని మాత్రమే వివరించాడు. చూసిన ఒక్కడూ ఇంతకుమించి ఎలాంటి వివరాలు అందించలేకపోవడంతో పోలీసులకు ఈ కేసు చాలా కష్టంగా మారింది. ముఖ్యంగా హైవేపై నిరంతరం వేలాది వాహనాలు తిరుగుతుండటం వల్ల ఆ చిన్న ఆధారంతో నిందితుడిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది.

ఈ దశలో పోలీసులు సృజనాత్మకంగా ఆలోచించి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. నాగ్‌పూర్ రూరల్ ఎస్పీ హర్ష్ పొద్దార్ దీని గురించి వివరిస్తూ.. యాక్సిడెంట్ జరిగిన ప్రాంతానికి సమీపంలో ఉన్న మూడు టోల్ ప్లాజాల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను తాము సేకరించినట్లు చెప్పారు. ఈ లక్షలాది వీడియో క్లిప్‌లను పరిశీలించడానికి ఏఐ అల్గారిథమ్‌ను వినియోగించామన్నారు. ఏఐ అల్గారిథం ఈ ఫుటేజీలను రెండు దశల్లో విశ్లేషించిందని.. మొదటి దశలో ఇది ట్రక్కుల వీడియోలను మాత్రమే గుర్తించి వాటిలో ఎరుపు రంగు గుర్తులు ఉన్నవాటిని వేరు చేసిందన్నారు. ఇక రెండో దశలో ప్రమాదం జరిగిన సమయాన్ని బట్టి ఏ ట్రక్కు ఎంత వేగంతో ప్రయాణించిందో లెక్కించి సరిగ్గా అదే సమయానికి అక్కడికి చేరుకున్న ట్రక్కును కచ్చితంగా గుర్తించినట్లు వెల్లడించారు.ఏఐ విశ్లేషణ ఆధారంగా పోలీసులు గ్వాలియర్-కాన్‌పూర్ హైవేపై ప్రయాణిస్తున్న ఒక ట్రక్కును గుర్తించారు. అది ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి సుమారు 700 కిలో మీటర్ల దూరంలో ఉంది. వెంటనే ఆ ట్రక్కును వెంబడించి ఆపిన పోలీసులు.. దాని డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఆపై విచారణ చేపట్టగా.. అతడు కూడా నేరాన్ని అంగీకరించాడు. ఇలా ఏఐ సాయంతో కేవలం 36 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు.

## కాన్‌పూర్‌లో బాలుడిని కాటేసిన విష సర్పం.. 2 గంటల్లోనే 76 ఇంజెక్షన్లు ఇచ్చిన వైద్యులు.. చివరకు?

**న్యూఢిల్లీ-నవభూమి:** కుక్కకాటుకు బొడ్డు చుట్టూ 16 ఇంజెక్షన్లు చేయించుకోవాలని చాలా మంది చెబుతుంటారు. ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదు కానీ ఒకప్పుడు మాత్రం 16 సూదులను తీసుకునే వాళ్లు కుక్క కరిచిన వాళ్లు. ఇంత పెద్ద మొత్తంలో ఇంజెక్షన్లు ఇప్పించుకునేది కుక్కకాటుకు గురైన వాళ్లే కాగా.. తాజాగా ఓ బాలుడికి పాము కరవగా.. వైద్యులు ఏకంగా 76 ఇంజెక్షన్లు ఇచ్చారు. ఇంత పెద్ద మొత్తంలో సూది మందులు వేసి మరీ అతడిని కాపాడారు. ఇప్పటి వరకు ఇంత ఎక్కువ మొత్తంలో ఇంజెక్షన్లు ఎవరికీ చేసుండకపోవడంతో.. అంతా ఆశ్చర్యపోతున్నారు. అసలతడికి ఇన్ని ఇంజెక్షన్లు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ జిల్లా ఉదయ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ 15 ఏళ్ల కరన్ అనే బాలుడు.. తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోనే కట్టెలు సేకరించడానికి వెళ్లాడు. అయితే అదే సమయంలో అనుకోకుండా అతడిని నాగుపాము కాటు వేసింది. వెంటనే విషయాన్ని తల్లిదండ్రులకు వివరించాడు. దీంతో వారు వెంటనే బాలుడికి పాము కరిచిన చోట కట్టు కట్టారు. విషం ఒళ్లంతా పాకకుండా ఉండాలని అలా చేశారు. అంతేకాకుండా పామును వెతికి మరీ చంపేశారు. దాన్ని ఓ కవర్లో వేసుకుని మోటార్ సైకిల్‌పై బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లారు.పామును గుర్తు పట్టడం ద్వారా సరైన యాంటీ-వెనమ్ ఇవ్వడం సులభమవుతుందని ఉద్దేశంతోనే చంపిన పామును వారు వెంట తీసుకెళ్లారు. అయితే ఆస్పత్రికి వెళ్లేలోపే బాలుడి పరిస్థితి చాలా విషమంగా మారిపోయింది. అతడికి శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. శరీరమంతా విషం వేగంగా వ్యాపిస్తున్న సంకేతాలు కనిపించాయి. సమయానికి స్పందించిన జిల్లా ఆసుపత్రిలోని అత్యవసర వైద్య అధికారి డాక్టర్ హరి మాధవ్ యాదవ్.. వెంటనే బాలుడికి చికిత్స ప్రారంభించారు. మొదట రెండు యాంటీ-వెనమ్ ఇంజెక్షన్లు ఇచ్చారు. కానీ బాలుడి ఆరోగ్యంలో ఎటువంటి మెరుగుదల కనిపించకపోవడంతో డాక్టర్ మరిన్ని ఇంజెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.రెండు గంటల వ్యవధిలో ప్రతి ఒకటిన్నర నిమిషాలకు ఒక ఇంజెక్షన్ చొప్పున మొత్తం 76 ఇంజెక్షన్లు ఇచ్చారు. ఈ చికిత్స మొత్తం ఆక్సిజన్ స్థాయిలను నిరంతరం పర్యవేక్షిస్తూ కొనసాగింది. ఒక్క పాము కాటుకు ఇంత భారీ స్థాయిలో యాంటీ-వెనమ్ ఇవ్వడం చాలా అరుదుగా జరుగుతుంది. ఇందుకు ఆసుపత్రిలో తగినంత యాంటీ-వెనమ్ సరఫరా అందుబాటులో ఉండటం ఒక వరంలాంటిదని వైద్యులు తెలిపారు. డాక్టర్ల సకాలంలో చేసిన ఈ ప్రయత్నమే బాలుడి ప్రాణాలను నిలిపిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

# భారతీయులారా.. ‘మేడిన్ ఇండియా’ వస్తువులనే కొందాం




**న్యూఢిల్లీ-నవభూమి:** రోడ్లు, డ్రైనేజీ బాగోలేకపోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. ‘మేడిన్ ఇండియా’ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు.భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. మోదీ ఎందుకలా చెప్పాల్సి వచ్చింది? ‘మేడిన్ ఇండియా’ వస్తువులు ఏవి? ప్రజలు ఏయే కంపెనీల వస్తువుల కొనాలి? దీనికి, దేశం అభివృద్ధి చెందడానికి ఉన్న సంబంధం ఏంటి? వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..“భారతదేశం అభివృద్ధి చెందేటట్లు.. వ్యక్తిగతంగా, సామాజికంగా పాటుపడుతూ.. దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ, దాన్ని సాధించడానికి కృషి చేయాలి”.. భారత పౌరులందరికీ రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక విధి ఇది. హక్కుల కోసం ఎలా పోరాడతామో ఈ బాధ్యతను కూడా అలానే నిర్వర్తించాలి. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని పదే పదే చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీ టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత ప్రజలు కొనే ప్రతి వస్తువులో భారతీయులు శ్రమ, చెమట ఉండాలని ప్రధాని అన్నారు.నిత్యం మనం కొంటున్న వస్తువుల్లో ఎన్ని మేడిన్ ఇండియా వస్తువులు ఉన్నాయి, మనకు తెలియకుండానే ఏయే రకాల విదేశీ వస్తువులను వాడుతున్నామో ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుసుకోవాలి. మేడిన్ ఇండియా ప్రొడక్టులు కొనేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేడిన్ ఇండియా వస్తువులు/ బ్రాండ్స్ లిస్ట్ ఇదే..

‘మేడిన్ ఇండియా’ కంపెనీలు/ బ్రాండ్స్ ఇవే:

నిత్యావసర వస్తువులు:

టాటా ఉప్పు కన్స్యూమర్ ప్రొడక్ట్స్ - ఉప్పు, టీ, బిస్కట్లు.. ఒక్కటేమిటి సాల్ట్ నుంచి సాఫ్ట్‌వేర్ వరకు అన్నీ తయారు చేస్తోంది టాటా. ప్రజల్లో అదే స్థాయిలో విశ్వాసం కూడా పొందింది. ప్రతి వస్తువు మీద టాటా ప్రొడక్ట్ అని ఉంటుంది. దాన్ని బట్టి సులువుగా గుర్తించొచ్చు.

ఆశీర్వాద్ - ఆహార పదార్థాలు, ఉప్పు, పిండి, సుగంధ ద్రవ్యాలు.

డాబర్ - ఆయుర్వేద ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు.

పతంజలి - ఆయుర్వేద, నిత్యావసర ఉత్పత్తులు.

గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ - (గోద్రేజ్ నం.1, సింథాల్ సబ్బులు, హిట్, గుడ్‌నైట్, రెన్యూ)

ఐటీసీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ - ఆశీర్వాద్, సన్‌ఫీస్ట్, బింగో, కిచెన్స్ ఆఫ్ ఇండియా, యిప్పీ, బీ నేచురల్, సన్‌రైజ్, సన్‌బీన్, ఫియామా, వివెల్, ఎంగేజ్, సుపీరియా, నిమైల్, సావ్లాన్, షవర్ టు షవర్, చార్మిస్, నిమ్ వాష్, క్లాస్ మేట్, పేపర్ క్రాఫ్ట్, మంగళ్ దీప్ అగర్ బత్తీ, గోల్డ్ ఫ్లేక్ సిగరెట్స్, క్లాసిక్ సిగరెట్స్, నేవీ కట్ సిగార్స్.. వంటి అనేక బ్రాండ్స్ ఉన్నాయి.

ఇమామి - వ్యక్తిగత సంరక్షణ, %ఖీవీజ+% - నవరత్న, బోరో ప్లస్, జండూ బామ్, మెంతో ప్లస్ బామ్, కేశ్ కింగ్, ఫేయిర్ అండ్ హ్యాండ్‌సమ్ వంటి బ్రాండ్లు ఇమామికి ఉన్నాయి.

హమ్‌దార్డ్ - యునాని మందులు, రూహ్ అఫ్జా

అమూల్ - పాల ఉత్పత్తులు

నిర్మ - డిటర్జెంట్లు, వ్యక్తిగత సంరక్షణ

ఉజాలా (జ్యోతి ల్యాబ్స్) - ఫాబ్రిక్ వైటెనర్

మైసూర్ శాండల్ (కర్ణాటక సబ్బులు - డిటర్జెంట్లు లిమిటెడ్ కంపెనీ)

ప్రెస్టీజ్ (%ఙఖ% ప్రెస్టీజ్) - వంటగది ఉపకరణాలు

మిల్టన్, సెల్లో - గృహోపకరణాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, పెన్నులు

హిమాలయ - వ్యక్తిగత సంరక్షణ, ఆయుర్వేద ఉత్పత్తులు

ఆహారం - పానీయాలు

అమూల్, పార్లే (పార్లే-జి, పార్లే ఉత్పత్తులు), బ్రిటానియా, హల్దిరామ్స్, క్యాంపా కోలా (రిలయన్స్), బికాజీ, మదర్ డైరీ, వాడిలాల్, ఎవరెస్ట్, %వీణ౦% (సుగంధ ద్రవ్యాలు), ఆశీర్వాద్ (%ఙజ%), రూహ్ అఫ్జా (హమ్‌దార్ద్), సఫోలా (మారికో), ఫ్రూటీ (పార్లే ఆగ్రో)

టెక్స్‌టైల్స్ %ఒ% దుస్తులు :

రేమండ్ - దుస్తులు

అరవింద్ - డెనిమ్, వస్త్రాలు

ఫ్యాబ్ ఇండియా

మాన్యవర్‌జి

బాంబే డైయింగ్ - బెడ్ %ఒ% బాత్ లినెన్

విమల్ (రిలయన్స్ ఇండస్ట్రీస్)

పీటర్ ఇంగ్లాండ్

అలెన్ సోలీ

వాన్ హ్యూసెన్ (ఆదిత్య బిర్లా గ్రూప్)

ఫ్లైయింగ్ మెషీన్ (అరవింద్)

లూయీ ఫిలిప్ (ఆదిత్య బిర్లా గ్రూప్)

మఫ్టీజి

స్పైకార్‌జి

బిబాజి

గ్లోబల్ దేశి

సబ్యాసాచిజి

పాంటలూన్స్ (ఆదిత్య బిర్లా గ్రూప్)

### ఆపరేషన్ సింధూర్: భారత్ దాడుల భయంతో

# కరాచీని ఖాళీ చేసిన పాకిస్థాన్




**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. మే 7 తేదీ తెల్లవారుజామున చేపట్టిన ఈ మిషన్ కేవలం 25 నిమిషాల్లోనే విజయవంతంగా పూర్తిచేసి.. భారత్ సైన్యం వెనక్కి వచ్చింది. అంతేకాదు, తమ ఆపరేషన్ పూర్తయిన విషయాన్ని పాకిస్థాన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్ కు కూడా సమాచారం ఇచ్చింది. అయితే, పాకిస్థాన్ నాయకత్వం బలమైన ప్రతీకారం గురించి మాట్లాడటంతో స్పందించింది. కానీ, ఇండియా టుడే ఓపెన్-సోర్స్ ఇంటెలిజెన్స్ (%ూ×చీ%) బృందం విశ్లేషించిన కరాచీ, గ్వాదర్ పోర్టుల శాటిలైట్ ఫోటోలు ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ నౌకదళం రక్షణాత్మక ధోరణిని అవలంబించినట్టు స్పష్టమైంది.మే 7న చేపట్టిన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో ఉపగ్రహ ఫోటోల ప్రకారం.. పాకిస్థాన్ నేవీ యుద్ధనౌకలను కరాచీలోని తమ డాక్‌యార్డ్ నుంచి వాణిజ్య టెర్మినల్స్‌లోకి తరలించింది. ఇంతలో ఇతర యుద్ధనౌకలు భారత తూర్పు వైపు ప్రయాణించే బదులు ఇరాన్ సరిహద్దు నుంచి కేవలం 100 కి.మీ దూరంలో ఉన్న పశ్చిమ పోర్టు గ్వాదర్‌కు వెళుతున్నట్టు కనిపించింది.తీవ్ర ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్ నేవీ ఆపరేషనల్ సంసిద్ధతను ఆర్మీ ఉన్నతస్థాయి వర్గాలు ప్రశ్నించాయి. 1971 బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో కరాచీ నౌకాశ్రయంపై జరిగిన సాహసోపేత దాడిలో పాల్గొన్న ఇండియన్ నేవీ రిటైర్డ్ కమాండర్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ ఎస్సీ సురేష్ బంగార మాట్లాడుతూ.. “మే 7న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాం.. పాకిస్థాన్ త్రివిధ దళాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి. కానీ, పాక్ యుద్ధనౌకలు అప్పటికీ నౌకాశ్రయంలో ఉండటం బట్టి అతి తక్కువ కార్యాచరణ సంసిద్ధతను సూచిస్తుంది’ అని అన్నారు. అంతేకాదు, పాక్ నేవీ నౌకలు వాణిజ్య టెర్మినల్‌లో డాకింగ్ చేయడాన్ని బట్టి ఆపరేషన్ సిందూర్ సమయంలో వాణిజ్య నౌకలను పాకిస్థాన్ రక్షణకవచంగా మార్చుకున్నట్టు అర్థమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ‘వాణిజ్య టెర్మినల్‌లో డాకింగ్ చేయడం అంటే క్షిపణి దాడుల నుంచి తప్పించుకోవడమనే సంకేతం.. వాణిజ్య విమానాలకు దగ్గరగా వారి సైనిక విమానాలను ఎగురవేయడం వంటి చర్యలు సహా పౌర ఆస్తులను ఫణంగా పెట్టే పాక్ ప్రవృత్తిని ఇది సూచిస్తుంది’ అని పేర్కొన్నారు.కాగా, ఆపరేషన్ సిందూర్‌కు కేవలం ఆరు నెలల ముందు.. పాకిస్థాన్ నేవీ దేశీయంగా అభివృద్ధి చేసిన అధునాతక బాలిస్టిక్ క్షిపణి %ూ%282ని నౌకదళంలో చేరినట్టు ప్రకటించింది. 350 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ బాలిస్టిక్ క్షిపణి అధిక ఖచ్చితత్వంతో దాడులు చేయగలదని ప్రగల్భాలు పలికింది. కానీ, ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పుడు మాత్రం మరో కథ చెప్పింది. అంతరిక్ష సంస్థ మాక్సర్ టెక్నాలజీస్ సేకరించి హై-రిజల్యూషన్ ఫోటోలు ఇరాన్ సరిహద్దు నుంచి కేవలం 100 కి.మీ. దూరంలో ఉన్న గ్వాదర్ పోర్టు వద్ద యుద్ధ నౌకలను డాక్ చేసినట్టు నిర్ధారించాయి.

# సీఈసీపై ప్రతిపక్షాల అభిశంసన తీర్మానం?

## అంతరిక్ష యాత్రికుడు శుక్లాపై చర్చకూ దూరం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** గత కొంతకాలంగా ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడిందంటూ ఆరోపిస్తూ.. నిరసనలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈనేపథ్యంలోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధం అవుతున్నట్లుగా వార్తలు వస్తున్నారు. ఇందుకు సంబంధించిన నోటీసును తీసుకు వచ్చేందుకు ఇప్పటికే ప్రతిపక్ష సభ్యులు నిర్ణయించుకున్నట్లుగా కూడా తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ఈ విషయం గురించి మీడియాతో మాట్లాడుతూ.. త్వరలోనే తాము దీనిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ఈ ప్రకటనపై ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఆయన నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని ఆరోపించాయి. ఈ నేపథ్యంలోనే ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయాని సమాచారం. అయితే ఈ తీర్మానాన్ని న్యాయమూర్తిని అభిశంసించే ప్రక్రియ మాదిరిగానే చేపడతామని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.


ఈ రాజకీయ యుద్ధానికి తోడు ఇండియా కూటమి మరో కీలక నిర్ణయాన్ని కూడా తీసుకుంది. ఇటీవల జరిగిన అంతరిక్ష యాత్రికుడు శుక్లా అంతరిక్ష మిషన్‌కు సంబంధించిన ప్రత్యేక చర్చకు కూడా హాజరు కాకూడదని నిర్ణయించుకుంది. లోక్‌సభ వేదికగా రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక చర్చను బహిష్కరించాలని ఇండియా కూటమిలోని నాయకులు నిర్ణయించుకున్నారు. ఒక ప్రతిపక్ష నేత ఈ విషయంపై మాట్లాడుతూ... ప్రభుత్వానికి సహకరించే బదులు తమ నిరసనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గమంటూ వివరించారు.రాహుల్ గాంధీ గతంలో ఎన్నికల కమిషన్ ఎన్నికల్లో బీజేపీకి సహాయం చేస్తోందని ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన సీఈసీ.. “మీరు మీ ఆరోపణలను నిరూపించలేకపోతే అవి నిరాధారమైనవిగా పరిగణించబడతాయి” అని వ్యాఖ్యానించారు. దీనికి బదులుగా రాహుల్ గాంధీ.. 2023లో ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఒక చట్టం ద్వారా ఎన్నికల కమిషన్‌ను బీజేపీ రక్షించుకుంటోందని ఆరోపించారు. ఈ రాజకీయ ఉద్రిక్తతలు ఒకవైపు ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు లేవనెత్తుతుంటే.. మరోవైపు ప్రతిపక్షాలు తమ నిరసనను తీవ్రతరం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ పరిణామాలు భారత రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## కులులో వర్ష బీభత్సం.. భారీగా విరిగిపడ్డ కొండచరియలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటం , ఆకస్మిక వరదలసంభవిస్తున్నాయి. దీంతో వందలాది రోడ్లు బ్లాక్ అయ్యాయి. వెయ్యికి పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి.తాజాగా హిమాచల్‌లో మరోసారి వర్షం బీభత్సం సృష్టించింది. కులుజిల్లాలో కురిసిన కుంభవృష్టికి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. కులులోని అతుల్-లార్జిసోంజ్ మార్గంలో విరిగిన కొండచరియల కారణంగా దాదాపు 15 పంచాయతీలకు ఈ రోడ్డుతో సంబంధాలు తెగిపోయాయి. చండీగఢ్-మనాలీ జాతీయరహదారిపై చాలాచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. బజౌరా చెక్‌పోస్టు వద్ద పెద్దసంఖ్యలో ప్రయాణికుల వాహనాలు నిలిచిపోయాయి. కసోల్-కులూ మార్గాన్ని కూడా మూసివేశారు. ఆకస్మిక వరదలకు అనేక చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి.

## దేశంలోనే తొలి 8 లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన మోదీ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోనే తొలి ఎనిమిది వరుసల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించారు. దేశ రాజధాని ఢిల్లీకి మరింత అనుసంధానం చేయడం, ప్రయాణ దూరం, వాహనాల రద్దీ, ట్రాఫిక్‌లను నియంత్రించేలా ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్ టెన్షన్ రహదారులు అందుబాటులోకి వచ్చాయి. సుమారు రూ.11వేల కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించారు.దేశంలో మొట్టమొదటి 8 లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రావడంతో ఢిల్లీ గురుగ్రామ్ మధ్య ప్రయాణ దూరం గంట నుంచి 20 నిమిషాలకు తగ్గనుంది. అంతేకాదు, ఎటువంటి ట్రాఫిక్ జామ్‌లు, రద్దీ లేకుండా ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకోవచ్చు. అంతేకాదు, నొయిడా నుంచి గురుగ్రామ్ మధ్య ప్రయాణించేవారికి కూడా ఉపశమనం లభిస్తుంది. గురుగ్రామ్ నుంచి ఫరీదాబాద్ మనేసర్, సొనిపట్, పానిపట్, చండీగఢ్‌లకు ప్రయాణ సమయం 50 శాతం మేర తగ్గనుండటం విశేషం.

29 కిలోమీటర్ల పొడవున్న ఇది ప్రస్తుతం దేశంలోనే అతి చిన్న ఎక్స్‌ప్రెస్‌వే. దీని వెడల్పు దాదాపు 34 మీటర్లు. ఈ ఎక్స్‌ప్రెస్‌వేలో 18.9 కి.మీ హర్యానాలో, మిగిలిన 10.1 కి.మీ ఢిల్లీలో ఉంది. ఇది మహిపాల్‌పూర్‌లోని శివుడి విగ్రహం నుంచి ప్రారంభమై గురుగ్రామ్‌లోని ఖేర్కి దౌలా టోల్ ప్లాజా వద్ద ముగుస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉక్కు, 20 లక్షల క్యూబిక్ మీటర్ల సిమెంట్‌ను ఉపయోగించారు. ఇందుకు రూ.9 వేల కోట్లు ఖర్చు చేశారు.

ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను సింగిల్ పిల్లర్‌పై 23 కి.మీ. ఎలివేటెడ్.. 4 కి.మీ. అండర్‌గ్రౌండ్‌లో నిర్మించారు. అంటే, వాహనాలు ఫ్లైఓవర్ పై, సొరంగం లోపల నడుస్తాయి. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలో నాలుగు అంతస్తులుగా మారే స్థలం కూడా ఉంది. ఈ స్థలం కింద ఒక అండర్‌పాస్.. దాని పైన ఒక సర్వీస్ లేన్.. దాని పైన ఒక ఫ్లైఓవర్ ఉండగా.. దాని పైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే వెళుతుంది. ఈ ప్రదేశానికి మల్టీ యుటిలిటీ కారిడార్ అని పేరు పెట్టారు. ఇది గురుగ్రామ్‌లోని సెక్టార్ 82 సమీపంలో ఉంది.

దేశంలోనే అత్యంత విశాలమైన సొరంగం

దేశంలోనే అత్యంత విశాలమైన 3.6 కి.మీ సొరంగాన్ని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించారు. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రెండు వైపులా మూడు లేన్ల సర్వీస్ రోడ్లు కూడా ఏర్పాటుచేశారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే శివమూర్తి నుంచి ప్రారంభమై ద్వారకా సెక్టార్ 21, గురుగ్రామ్ సరిహద్దు, బసాయి గుండా వెళ్లి ఖిడ్కి దౌలా టోల్ ప్లాజా వద్ద ముగుస్తుంది.

## ఆ గణేశుడి మండపానికి ఏకంగా రూ.474 కోట్ల ఇన్సూరెన్స్..!

**న్యూఢిల్లీ-నవభూమి:** యావత్ భారత దేశం గణపతి నవరాత్రి ఉత్సవాలకు కు సిద్ధమవుతోంది. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం అంతటా మండపాలను ముస్తాబు చేస్తున్నారు. ప్రతి ఏటా ఖరీదైన గణేశుడి విగ్రహాలు భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటయ్యే తాత్కాలిక మండపాలు ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఏదైనా జరిగితే భారీగా నష్టపోకుండా కొన్ని మండపాలకు ఇన్సూరెన్స్ చేస్తారు.ఈ నేపథ్యంలోనే ముంబైలోని ఓ గణేశుడి మండపానికి కూడా ఏకంగా రూ.474.46 కోట్లకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ముంబై శివారులోని మతుంగా ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా జీఎస్‌బీ సేవామండల్.. వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నది. ఈసారి 71వ వార్షికోత్సవం జరగనుంది.దేశంలోనే సంపన్న వినాయకుడిగా పేరొందిన ఈ విఘ్నేశ్వరుడి వేడుకలకు ఈ ఏడాది ఏకంగా రూ.474.46 కోట్లతో బీమా చేయించారు. ఇక్కడి విగ్రహాన్ని భారీఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించనుండటమే అందుకు కారణం. గత ఏడాది సైతం ఈ గణేశ్ మండపానికి రూ.400.58 కోట్లతో బీమా చేయించినట్లు నిర్వాహకులు మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు బంగారం, వెండి ధరలు పెరగడంతో బీమా విలువను కూడా పెంచారు.

## క్రిషాంగి మేష్రామ్‌కు అరుదైన గౌరవం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ సంతతికి చెందిన మహిళ క్రిషాంగి మేష్రామ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అండ్ వేల్స్‌లో అత్యంత పిన్నవయసున్న సొలిసిటర్‌గా ఆమె క్వాలిఫై అయ్యారు. 21 ఏళ్ల వయసులోనే ఆమె యంగెస్ట్ సోలిసిటర్ అయ్యారు. అకాడమిక్, ప్రొఫెషనల్ కెరీర్‌లో ఆమె అత్యద్భుతంగా రాణించారు. 15 ఏళ్ల వయసు నుంచే క్రిషాంగి .. న్యాయ విద్యలో అందరి దృష్టిని ఆకర్షించారు.%పశ్చిమ బెంగాల్‌లో క్రిషాంగి పెరిగింది. ప్రస్తుతం ఆమె యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉంటోంది. ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఆమె న్యాయ విద్యను అభ్యసించింది. లెర్నింగ్ మోడల్ అనుకూలంగా ఉండడంతో%్ర% క్రిషాంగి ఎల్ఎల్‌బీ విద్యలో యూనివర్సిటీ టాప్‌గా నిలిచారు. 18 ఏళ్ల వయసు వచ్చే లోగా ఆమె న్యాయ విద్యలో ఫస్ట్ క్లాస్ హానర్స్ డిగ్రీ పొందారు. చాలా చురుకుగా, వేగంగా ఆమె న్యాయవృత్తిలో దూసుకెళ్లింది. 15 ఏళ్ల వయసులోనే ఎల్ఎల్‌బీ చదువుకునే అవకాశాన్ని ఓపెన్ యూనివర్సిటీ కల్పించిందని, దానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ఆమె వెల్లడించారు. 2022లో క్రిషాంగి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2024లో మాంచెస్టర్ లో ఆమె అ... సెర్మనీకి హాజరయ్యారు. డిగ్రీ, పీజీ తర్వాత రెండేళ్ల పాటు సింగపూర్‌లో ఓ న్యాయ కంపెనీలో ఇంటర్న్‌షిప్ చేశారు. దీంతో అంతర్జాతీయ లీగల్ ప్రాక్టీస్‌లో ఆమె ఆసక్తి పెరిగింది.

## దళిత రాజకీయ సాధికారిత - విస్మృత వాస్తవాల వేదిక

దేశవ్యాప్తంగా రాజకీయ వేదికలలో దళితుల ఉనికి కనిపిస్తుంది. శాసనసభల్లోనూ, పార్లమెంట్‌లోనూ దళితులకు ప్రాతినిధ్యం ఉన్నట్టే కనిపిస్తోంది. కానీ ఈ కనిపించే ఉనికి, ఒక సమగ్ర రాజకీయ అధికార గొంతుకగా మారలేకపోయింది. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? దళిత రాజకీయ సాధికారిత అంటే కేవలం ఎన్నికలలో సీట్లు సాధించడం మాత్రమేనా? లేక వ్యవస్థను సవాలు చేసే ప్రత్యామ్నాయ దృక్పథం సృష్టించడమా? అనే ప్రశ్నలు నేడు మరింత పదునుగా నిలుస్తున్నాయి. రాజకీయ పార్టీలు దళితులను నామమాత్ర ప్రాతినిధ్యానికి పరిమితం చేశాయి. ఒకటి అర మంత్రివర్గ పదవులు, కొద్దిపాటి సీట్లు %-% అంతే. నిర్ణయాత్మక స్థానాల్లో దళితులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఒకవేళ నిర్ణయాధికార స్థానాల్లో చేరుకున్నా, ఆ నాయకులలో దళిత స్పృహ కన్నా దొరల స్పృహే ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ఒక లోతైన విరోధాభాసం. దళిత సమాజ అభ్యున్నతి కోసం నిలబడాల్సిన నాయకులు, అగ్రకులాల ఆశీర్వాదాల కోసం ఆరాటపడాల్సి వస్తోంది. దళిత నాయకత్వం ఈ బంధనంలో చిక్కుకోవడం వలన ఉద్యమం యొక్క అసలు లక్ష్యాలు నిస్సారమవుతున్నాయి. ఇప్పటి దళిత ఉద్యమాలు అంతర్గత విభేదాలతో, చీలికలతో బలహీనమవుతున్నాయి. ఒకప్పుడు విముక్తి, సమానత్వం, కుల నిర్మూలన వంటి విశాల లక్ష్యాలతో ముందుకు సాగిన ఉద్యమాలు, నేడు వ్యక్తిగత ప్రయోజనాల వైపు మలుపు తిరిగాయి. పార్టీల ప్రలోభాలు, పదవి ఆశలు, వ్యక్తిగత లాభాల కోసం నాయకుల మధ్య పోటీలు విభజనలను మరింత పెంచుతున్నాయి. దీనివల్ల సామూహిక దళిత శక్తి ఒక్క చోట నిలవలేక, చిన్న చిన్న గుంపులుగా విభజించబడుతోంది. ఈ విభజనల వెనుక సామాజిక%-%ఆర్థిక భేదాలు కూడా ఉన్నాయి. రిజర్వేషన్ల లబ్ధిదారులైన మధ్యతరగతి దళితులు, దళిత మేధావులు సామాన్య దళితుల సమస్యల నుండి దూరమవుతున్నారు. వారు పరిమిత ప్రయోజనాలకే కట్టుబడి, విస్తృతమైన మార్పు కోసం శ్రమించటంలో వెనకడుగు వేస్తున్నారు. ప్రాథమిక స్థాయి దళిత జనాల దౌర్భాగ్యం, ఆకలి, హింస, అణచివేతల వాస్తవాలను విస్మరించడం ద్వారా ఉద్యమానికి, నాయకత్వానికి మధ్య గల విబేధం మరింత లోతుగా మారుతోంది. దళిత సమాజంలో ఒక సమగ్ర ప్రతీక, ఒకే భాషా, సాంస్కృతిక ఐక్యత లేకపోవడం మరో పెద్ద సమస్య. వేర్వేరు ఉపకులాలు, వేర్వేరు దళిత సమూహాలు తమ స్వంత ప్రయోజనాల కోసం ప్రత్యేక దారులు పడటం వల్ల దళిత ఐక్యత బలహీనమవుతోంది. పార్లమెంటరీ రాజకీయాల ధోరణి ఈ విభేదాలను మరింతగా ప్రోత్సహించింది. వ్యక్తిగత గుర్తింపు, వ్యక్తిగత లాభాల కోసం పోటీ పడటం వల్ల సామూహిక చైతన్యం, సమగ్ర రాజకీయ వ్యూహం వెనకబడింది. ఇక అంబేడ్కర్ వారసత్వం విషయంలోనూ ఒక విస్మృత వాస్తవం కనిపిస్తోంది. ఆయన విప్లవాత్మక చైతన్యం, కుల నిర్మూలన సిద్ధాంతం, సమానత్వ దృష్టి %-% ఇవన్నీ ఒక విగ్రహారాధన స్థాయికి పరిమితం చేయబడ్డాయి. ఆయన ఆలోచనల విప్లవాత్మక స్వరూపం ప్రస్తుత దళిత రాజకీయాలలో కనిపించడం లేదు. ప్రతీకాత్మక వినియోగం ఎక్కువై, కార్యాచరణ మార్గం కనిపించడం లేదు. ఇది దళిత ఉద్యమాన్ని మూలంగా బలహీనపరిచే అంశం. ముఖ్య రాజకీయ వ్యవస్థ, ప్రధాన పార్టీల నిర్మాణం దళిత నాయకత్వ సామర్థ్యాన్ని నిరోధిస్తోంది. దళిత ఉద్యమంలోని కొన్ని వర్గాలను రాజకీయాల్లో చేర్చుకోవడం ద్వారా ఉద్యమం యొక్క స్వతంత్ర స్వరూపాన్ని నీరుగార్చుతోంది. ఎన్నికల పరిమితులు, పార్టీల లెక్కలు ఉద్యమాన్ని చిన్న చిన్న గుంపులుగా విభజిస్తున్నాయి. ఈ విధంగా దళిత నాయకత్వం రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల దాకా మాత్రమే పరిమితమైపోయి, వ్యవస్థాపిత అసమానతలను సవాలు చేసే శక్తిని కోల్పోతున్నది. అందువల్ల దళిత రాజకీయ సాధికారిత కేవలం సీట్లు గెలుచుకోవడమే కాదు. అది ఒక శక్తివంతమైన సామాజిక-రాజకీయ మార్పు సాధనమవ్వాలి. ఎన్నికల లెక్కలు, పార్టీల పరిమితులను అధిగమించి, ప్రాథమిక స్థాయి దళిత ఉద్యమాలను బలోపేతం చేయాలి. భావజాల ఐక్యత, దళిత ఉపకులాల మధ్య సమగ్రత, యువ నాయకత్వానికి ప్రోత్సాహం ఇవి కొత్త దిశ చూపగలవు. అంబేడ్కర్ ఆలోచనలను ప్రతీకలుగా కాకుండా కార్యాచరణ మార్గదర్శకాలుగా అవలంబించాలి. దళితుల నిజమైన రాజకీయ సాధికారిత అంటే వారు తమ సామూహిక శక్తితో వ్యవస్థాపిత అణచివేతను సవాలు చేయడం, సమాజంలో సమానత్వాన్ని సాధించడమే. ఈ దిశలో ఒక సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితేనే దళిత ఉద్యమం తన విప్లవాత్మక తేజస్సును తిరిగి

# మానవత్వం: మనిషిలోని మహోన్నత గుణం



మానవత్వం అంటే కేవలం మనుషులుగా జీవించడం మాత్రమే కాదు, మనిషిగా జీవించేందుకు అవసరమైన ఉన్నతమైన గుణాలను పెంపొందించుకోవడం. ఇది ఒక వ్యక్తిలోని కరుణ, దయ, ప్రేమ, సహనం, సానుభూతి వంటి సద్గుణాల సమ్మేళనం. ఒక సమాజం లేదా దేశం అభివృద్ధి చెందడానికి ఆర్థిక వనరులు ఎంత ముఖ్యమో, మనుషులు మానవత్వంతో జీవించడం అంతే ముఖ్యం. మానవత్వం లేని సమాజం కేవలం స్వార్థంతో నిండి, చిన్నాభిన్నం అవుతుంది. మన భారతీయ సంస్కృతి 'వసుధైవ కుటుంబకం' అనే గొప్ప సూత్రాన్ని బోధిస్తుంది, అంటే ఈ ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం అని. ఈ సూత్రం మానవత్వం యొక్క సారానికి ఒక చక్కని ఉదాహరణ.

మానవత్వ అవశ్యకత:

మానవత్వం మనిషిని కేవలం ఒక జీవిగా కాకుండా, ఆలోచనలు, భావాలు కలిగిన ఒక మహోన్నత శక్తిగా మారుస్తుంది. ఇది మన సమాజ నిర్మాణానికి పునాదిగా పనిచేస్తుంది. మానవత్వం ఉన్న చోట ప్రజల మధ్య ప్రేమ, నమ్మకం, సహకారం పెరుగుతాయి. ఇది ఒకరికొకరు సహాయం చేసుకునే సంస్కృతిని ప్రోత్సహిస్తుంది, తద్వారా బలమైన సురక్షితమైన సమాజం ఏర్పడుతుంది. మానవత్వం కేవలం సమాజాన్ని మాత్రమే కాదు, ఒక వ్యక్తి అంతర్గత ఎదుగుదలకు కూడా సహాయపడుతుంది. ఇది ఒక వ్యక్తిని స్వార్థం నుండి దూరం చేసి, ఇతరుల పట్ల ప్రేమను పెంచుతుంది. ఇతరులకు సహాయం చేసినప్పుడు కలిగే ఆనందం, ఆత్మసంతృప్తి అంతర్గత శాంతి అమూల్యమైనవి.

ఉదాహరణకు, మన చుట్టూ ఉన్న అనేక సంఘటనలను గమనించండి. ఒక రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు, వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే వ్యక్తిలో కనిపించేది మానవత్వమే. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులను కాపాడేవారు, నిరాశ్రయులకు ఆహారం, ఆశ్రయం కల్పించేవారు మానవత్వానికి నిలువుటద్దాలు. ఇటువంటి సంఘటనలు మనుషుల మధ్య నమ్మకాన్ని పెంచి, సమాజాన్ని మరింత




దృఢంగా మారుస్తాయి. అంతేకాకుండా, ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి మానవత్వం అత్యంత అవశ్యకం. మానవత్వం అహింస, క్షమ అనే సూత్రాలను బోధిస్తుంది. ఈ గుణాలు యుద్ధాలు, కలహాలు, విద్వేషాలను తగ్గించి, ప్రపంచ దేశాల మధ్య సఖ్యతను పెంపొందించగలవు. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు, గొప్ప నాయకులు, తత్వవేత్తలు మానవత్వ గొప్పతనాన్ని చాటి చెప్పారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం, మదర్ థెరిస్స నిస్వార్థ సేవ, నెల్సన్ మండేలా క్షమాగుణం మానవత్వ శక్తికి నిదర్శనాలు.

**మానవత్వ ముఖ్య లక్షణాలు:**

మానవత్వం అనే విస్తృతమైన భావనను మనం కొన్ని ప్రధాన లక్షణాల ద్వారా మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు. కరుణ, సానుభూతి అనేవి మానవత్వానికి మూలస్తంభాలు. కరుణ అంటే ఇతరుల బాధను అర్థం చేసుకొని, వారి స్థానంలో మనల్ని మనం ఊహించుకోవడం. ఒక పేదవాడి ఆకలిని, ఒక రోగి బాధను, లేదా ఒక నిస్సహాయుడి నిరాశను మనసుతో అనుభవించడమే కరుణ. ఈ కరుణ అనే భావనను ఆచరణలో పెట్టడమే సానుభూతి. కరుణ కలిగిన వ్యక్తి సహాయం చేయకుండా ఉండలేడు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. ఒకరికి మాట సాయం చేయడం, ధైర్యం చెప్పడం, లేదా ఒక చిన్న పనిలో తోడుగా ఉండటం కూడా సహాయమే. ఉదాహరణకు, బస్సులో ఒక వృద్ధుడికి సీటు ఇవ్వడం, బరువు మోస్తున్న వ్యక్తికి సహాయం చేయడం, లేదా దారి తప్పిన చిన్నారిని తల్లిదండ్రులకు చేర్చడం వంటి సంఘటనలు చిన్నవిగా అనిపించినా, వాటిలో మానవత్వం యొక్క గొప్పతనం దాగి ఉంటుంది.

అలాగే, సహనం, గౌరవం మానవత్వంలో అంతర్భాగం. ప్రపంచం భిన్నత్వంతో కూడుకుని ఉంది. మనకు నచ్చని అభిప్రాయాలను కూడా గౌరవంగా స్వీకరించగలగడం గొప్ప మానవత్వ లక్షణం. భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడగలిగే గుణం ఇది. ఇక, ఎవరైనా మనకు హాని చేసినప్పుడు వారిపై పగ సాధించడం కంటే, వారిని క్షమించడం గొప్ప మానవత్వం. క్షమ అనేది మనసును తేలికపరిచే ఒక శక్తి. ఇది మనకు మానసిక ప్రశాంతతను ఇస్తుంది. చివరగా, సమానత్వం అనేది మానవత్వంలో ఒక ముఖ్యమైన భాగం. మానవత్వం అందరినీ సమానంగా చూడాలని బోధిస్తుంది. కులం, మతం, రంగు, లింగం, ధనవంతుడు-పేదవాడు వంటి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవించాలి. ప్రతి మనిషికి గౌరవంగా జీవించే హక్కు ఉంది.

రోజువారీ జీవితంలో మానవత్వాన్ని పెంపొందించుకోవడం:

మానవత్వం అనేది కేవలం పెద్ద పెద్ద త్యాగాలు చేయడం ద్వారానే వ్యక్తమవుతుంది అనుకోవడం తప్పు. మన రోజువారీ జీవితంలో చిన్న చిన్న పనుల ద్వారా కూడా మానవత్వాన్ని ప్రదర్శించవచ్చు. ఉదాహరణకు, నిస్సహాయంగా ఉన్న జంతువులకు సహాయం చేయడం, పొరుగువారికి ఏదైనా చిన్న పనిలో తోడుగా ఉండటం, లేదా కష్టాల్లో ఉన్న స్నేహితుడిని పలకరించి ధైర్యం చెప్పడం వంటివి మనలో మానవత్వాన్ని పెంచుతాయి. రోడ్డుపై కూరగాయలు అమ్ముకునే వృద్ధురాలిని పలకరించి, ఆమెకు సహాయం చేయడం, లేదా వర్షంలో తడుస్తున్న వీధి కుక్కకు ఆశ్రయం కల్పించడం వంటివి చిన్న పనులే అయినా, వాటిలో గొప్ప మానవత్వం దాగి ఉంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించడం, ఒక చిన్న చిరునవ్వు కూడా ఇతరుల మనసును సంతోషపెడుతుంది. ఇతరుల తప్పులను విమర్శించడం కంటే, వారిని అంగీకరించడం, ప్రోత్సహించడం మానవత్వమే. మానవత్వం ఒక వ్యక్తిలోని నైతిక బలాన్ని, ఉన్నతమైన గుణాలను సూచిస్తుంది. ఇది మన సమాజాన్ని మరింత సంతోషంగా, శాంతియుతంగా ఉంచుతుంది. మనం ప్రతి ఒక్కరం మన జీవితంలో మానవత్వాన్ని పెంపొందించుకోవడం ద్వారా, ఒక మంచి సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడవచ్చు. ఎందుకంటే, మనిషి మనిషిగా జీవించడానికి తోడ్పడేది మనలో ఉండే మానవత్వం మాత్రమే. మానవత్వం అనేది మనం నేర్చుకోవాల్సిన ఒక పాఠం కాదు, మన జీవితంలో భాగం చేసుకోవాల్సిన ఒక అలవాటు.

**19న ప్రపంచ మానవత్వ దినోత్సం సందర్భంగా...**

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# భారతదేశంలో కోచింగ్ సెంటర్లను ప్రభావితం చేస్తున్న ఖాన్



రాఖీ పండుగ సందర్భంగా 15 వేలమంది విద్యార్థినిలు రాఖీలు కట్టడంతో గిర్నీస్ బుక్ లోకెక్కిన ఖాన్ సర్







విద్యార్థులకు సాధారణ విద్యతోపాటు రకరకాల పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందదానికి ప్రత్యేక శిక్షణ కోసం నేటి యుగంలో కోచింగ్ సెంటర్లను ఎంచుకుంటున్నారు . గత 20 సంవత్సరాలుగా భారతదేశ ముఖ్య పట్టణంలో అన్నింటిలో కూడా అన్ని స్థాయిలో కోచింగ్ సెంటర్ లో నడుస్తున్నాయి .

ఇటీవల కాలంలో భారతదేశం మొత్తంలో అత్యధిక ప్రభావితం కలిగిన కోచింగ్ సెంటర్ లు బీహార్‌లోని పాట్నాకు చెందిన ఖాన్ సర్ పేరు మార్మ్రవుతుంది . గత రెండు మూడు నెలలుగా అతను చేస్తున్న ప్రతి పని కూడా చర్చనీయాంశంగా మారుతుంది . తక్కువ ఫీజులతో విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి వారిని ప్రయోజకులను చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆయన వివాహం చేసుకున్నారు . కానీ దేశంలో ఉన్న పరిస్థితుల దృశ్య విందు ఏర్పాటు చేయలేదు. నెలరోజుల తర్వాత తన వద్ద శిక్షణ పొందుతున్న వేల మందికి వరుసగా భోజనాలు ఏర్పాటుచేసి చరిత్రకి ఎక్కారు . మరోవైపు వారం రోజుల క్రితం జరిగిన రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థులు ఆయనకు పదిహేను వేలమంది రాఖీలు కట్టడంతో ప్రపంచ గిర్నీస్ రికార్డులోకి ఎక్కారు . దీంతోపాటు అనేక టీవీ, సోషల్ మీడియా చర్చల్లో లోతైన అధ్యయనంతో సమాధానం చెప్పటంలో అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. మరోవైపు ఒక అడుగు ముందుకు వేసి పాట్నా తో పాటు బీహార్ లోని ప్రతి జిల్లా కేంద్రాల్లో కిడ్నీ రోగుల కోసం డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

ఫైజల్ ఖాన్ ప్రసిద్ధంగా ఖాన్ సర్ అని పిలువబడే ఒక ప్రముఖ భారతీయ ఉపాధ్యాయుడు, యూట్యూబర్, వ్యవస్థాపకుడు, ఆయన వినూత్న బోధనా పద్ధతుల ద్వారా భారతదేశంలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఆయన ఖాన్ గ్లోబల్ స్టడీస్ (%ఖ+గూ%) స్థాపకుడు %ఖూజ, దీూజ, జీూజ, ాజూ, చీణూ, జణూ, ూజ%, బ్యాంక్, రైల్వే ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అందుబాటులో ఉన్న, నాణ్యమైన విద్యను అందిస్తారు. ఖాన్ సర్, అంటే ఫైజల్ ఖాన్, ఒక సాధారణ ఉపాధ్యాయుడి నుండి భారతదేశంలో విద్యా రంగంలో ఒక శక్తివంతమైన శక్తిగా ఎదిగారు. ఆయన యొక్క హాస్యాస్పదమైన సరళమైన బోధనా శైలి, సాంకేతికతను ఉపయోగించడం, సరసమైన విద్యపై దృష్టి సారించడం ద్వారా మిలియన్ల మంది విద్యార్థుల జీవితాలను మార్చారు. వివాదాలు ఉన్నప్పటికీ, ఆయన తన లక్ష్యం నుండి వెనక్కి తగ్గలేదు నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో కృషి చేస్తున్నారు. ఆయన జీవితం పట్టుదల, నిస్వార్థ సేవ, విద్యపై అచంచలమైన నిబద్ధతకు ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణ.

ఖాన్ సర్ 1993లో ఉత్తరప్రదేశ్‌లోని దేవరియాలో మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి కాంట్రాక్టర్‌గా, తల్లి గృహిణిగా ఉన్నారు. ఆయన తాత, ఇక్బాల్ అహ్మద్ ఖాన్, ఒక ఉపాధ్యాయుడు, ఇది ఖాన్ సర్‌కు విద్యపై ఆసక్తిని కలిగించడంలో ప్రేరణగా నిలిచింది. దేవరియాలోని పర్మార్ మిషన్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ఖాన్ సర్, ఆ తర్వాత అలహాబాద్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (%దీ.ూఽ%.) మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీలను పొందారు. అదనంగా, ఆయన భూగోళశాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్‌డిగ్రీని కూడా సాధించారు. బాల్యంలో, ఖాన్ సర్ భారత సైన్యంలో చేరాలని ఆకాంక్షించారు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు, కానీ విజయం సాధించలేదు. ఆయన %చీణూ% పరీక్ష రాసి రాత పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు, కానీ శారీరక పరీక్షలో విఫలమయ్యారు. ఈ వైఫల్యాలు ఆయనను నిరుత్సాహపరచలేదుబీ బదులుగా, ఆయన విద్యా రంగంలో తన మార్గాన్ని ఎంచుకున్నారు.

వృత్తి ఆరంభం

ఖాన్ సర్ తన ఉపాధ్యాయ వృత్తిని పాట్నాలోని ఒక స్థానిక కోచింగ్ ఇన్స్టిట్యూట్‌లో ఆరుగురు విద్యార్థులతో ప్రారంభించారు. ఆయన హాస్యాస్పదమైన, సరళమైన, ఆకర్షణీయమైన బోధనా శైలి విద్యార్థులను ఆకర్షించింది, దీనితో ఆయన తరగతులు త్వరగా 40, 50, 150కి పైగా విద్యార్థులతో నిండిపోయాయి. ఆయన ప్రజాదరణ కారణంగా, కోచింగ్ ఇన్స్టిట్యూట్ యజమాని ఆయనను తన అసలు గుర్తింపును దాచమని సూచించారు, దీనితో ఆయన "ఖాన్ సర్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 2010లో, ఆయన పాట్నాలో ఖాన్ జీఎస్ రీసెర్చ్ సెంటర్‌ను స్థాపించారు, ఇది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించింది.

డిజిటల్ విద్యలో విప్లవం.

2019లో, కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆయన ఆఫ్‌లైన్ కోచింగ్ సెంటర్ మూసివేయబడినప్పుడు, ఖాన్ సర్ డిజిటల్ వేదికల వైపు మళ్లారు. ఆయన "ఖాన్ జీఎస్ రీసెర్చ్ సెంటర్" పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు, ఇది ప్రస్తుత వ్యవహారాలు, చరిత్ర, భూగోళశాస్త్రం, రాజనీతి శాస్త్రం ఇతర సబ్జెక్టులపై వీడియోలను అందిస్తుంది. ఆయన హాస్యాస్పదమైన సరళమైన వివరణలు విద్యార్థులను ఆకర్షించాయి, దీనితో ఆ ఛానెల్ మూడు సంవత్సరాలలో 19 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లను సంపాదించింది. 2025 నాటికి, ఈ ఛానెల్ 23.4 మిలియన్ సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది, ఆయన రెండవ ఛానెల్ "ఖాన్ గ్లోబల్ స్టడీస్" 4.7 మిలియన్ సబ్‌స్క్రైబర్లను సాధించింది.

2021లో, ఖాన్ సర్ "ఖాన్ సర్ ఆఫీసియల్" అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించారు, ఇది ఆన్‌లైన్ కోర్సులు స్టడీ మెటీరియల్‌ను అందిస్తుంది, దీనితో భారతదేశం అంతటా విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చింది. ఆయన యొక్క ఖాన్ గ్లోబల్ స్టడీస్ సంస్థ పాట్నా, ప్రయాగ్‌రాజ్, ఢిల్లీ, డెహ్రాడూన్‌లలో శాఖలను కలిగి ఉంది, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు సమగ్ర శిక్షణను అందిస్తుంది.

**విజయాలు గుర్తింపు**

**1) యూట్యూబ్ విజయం :**

ఖాన్ సర్ యొక్క యూట్యూబ్ ఛానెల్, ఖాన్ జీఎస్ రీసెర్చ్ సెంటర్, 2025 నాటికి 23.4 మిలియన్ సబ్‌స్క్రైబర్లు 2.37 బిలియన్ వీక్షణలను సాధించింది. ఆయన రెండవ ఛానెల్, ఖాన్ గ్లోబల్ స్టడీస్, 4.7 మిలియన్ సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది.

**2) అవార్డులు :**

2018లో బీహార్ గౌరవ్ సమ్మాన్ అవార్డు, 2019లో నేషనల్ ఎడ్యుకేషన్ అవార్డు, 2025లో బీహార్ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ చేత "చాంపియన్స్ ఆఫ్ చేంజ్ బీహార్" అవార్డు అందుకున్నారు.

3) టీవీ షోలు :

2022లో, ఆయన సోనీ టీవీలోని "ది కపిల్ శర్మ షో"లో గౌర్ గోపాల్ దాస్ వివేక్ బింద్రాతో కలిసి కనిపించారు. 2023లో, అమితాబ్ బచ్చన్ హోస్ట్ చేసిన "కౌన్ బనేగా క్రోర్‌పతి"సీజన్ 15లో అతిథిగా పాల్గొన్నారు.

**4) సామాజిక సహకారం :**

ఖాన్ సర్ పాట్నాలో ఒక గోశాలను స్థాపించారు, ఇది వీధి ఆవులకు ఆశ్రయం కల్పిస్తుంది, ఒక లైబ్రరీని కూడా నిర్మించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత శిక్షణను అందిస్తారు.

**వివాదాలు.**

ఖాన్ సర్ తన వృత్తిలో అనేక వివాదాలను ఎదుర్కొన్నారు:

1) ఫ్రాన్స్-పాకిస్తాన్ వీడియో (2021) : ఫ్రాన్స్-పాకిస్తాన్ సంబంధాలపై ఒక వీడియోలో, ఆయన పాకిస్తాన్‌లోని పిల్లల ప్రదర్శనలను విమర్శించారు, దీనితో కొందరు ఆయనను ఇస్లామోఫోబిక్‌గా ఆరోపించారు.

2) ప్రొటెస్ట్ (2022) : రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ యొక్క పరీక్షకు సంబంధించిన నిరసనలలో ఆయన పాత్ర ఆరోపణలతో, ఆయనపై నమోదైంది.

3) సురేష్-అబ్దుల్ వీడియో (2022) : ఒక వీడియోలో, హిందూ ముస్లిం పేర్లతో వాక్యాల అర్థం మారుతుందని వివరించడం వివాదాస్పదమైంది, దీనిపై రాజకీయ నాయకులు ఆయన అరెస్ట్‌ను డిమాండ్ చేశారు. 4)కాశ్మీర్ వ్యాఖ్యలు (2023) : కాశ్మీర్‌లో శాంతిని స్థాపించడానికి రాయి విసిరే వారిని దేశంలోని వివిధ ప్రాంతాలకు పంపాలని సూచించడం వివాదానికి దారితీసింది.

5) వివాదం (2025) : 70వ ప్రిలిమినరీ పరీక్ష నియమాల మార్పులపై నిరసనలకు మద్దతు ఇచ్చినందుకు, ఆయనపై చట్టపరమైన నోటీసు జారీ చేసింది.

**వ్యక్తిగత జీవితం**

ఖాన్ సర్ 2025 మే 7న %ూా.ా%. ఖాన్‌ను వివాహం చేసుకున్నారు. భారత-పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా వివాహం గోప్యంగా జరిగింది. 2025 జూన్ 2న పాట్నాలో రిసెప్షన్ జరిగింది, జూన్ 6న విద్యార్థుల కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

**ఆర్థిక స్థితి**

2024 నాటికి, ఖాన్ సర్ యొక్క నికర విలువ సుమారు రూ.41 కోట్లు (అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం). ఆయన ఆదాయం యూట్యూబ్ ఛానెల్, కోచింగ్ ఇన్స్టిట్యూట్, మొబైల్ యాప్, పుస్తకాల ప్రచురణ నుండి వస్తుంది. ఆయన నెలకు రూ,12-15 లక్షలు యూట్యూబ్ నుండి సంపాదిస్తారు. అయినప్పటికీ, ఆయన తన ఆదాయంలో ఎక్కువ భాగాన్ని సామాజిక సేవలకు పేద విద్యార్థులకు ఉచిత విద్య కోసం విరాళంగా ఇస్తారు.

**ఖాన్ సర్ ప్రభావం.**

ఖాన్ సర్ వినూత్న బోధనా పద్ధతులు, సరసమైన ధరలలో విద్యను అందించడం, సాంకేతికతను ఉపయోగించడం ద్వారా భారతదేశంలో విద్యా రంగంలో గణనీయమైన ప్రభావాన్ని చూపారు. ఆయన పోటీ పరీక్షల కోసం సాధారణంగా రూ.2.5 లక్షల ఫీజును కేవలం రూ.7500కి అందిస్తారు, దీనితో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది. ఆయన ఒకసారి రూ.107 కోట్ల ఆఫర్‌ను తిరస్కరించి, తన విద్యార్థుల కోసం తక్కువ ఫీజుతో బోధించడాన్ని ఎంచుకున్నారు, ఇది ఆయన నిస్వార్థ సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

**ఆసక్తికర విషయాలు....**

ఖాన్ సర్‌ను కొందరు విద్యార్థులు "అమిత్ సింగ్" అనే పేరుతో కూడా పిలుస్తారు.

ఆయన బాల్యంలో గిల్లీ దండా ఆడేవారు.

బాలీవుడ్ నటి రవీనా టాండన్ ఆయనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతుంది.

ఆయన రక్షాబంధన్ సందర్భంగా గతంలో 7,000 మందికి పైగా విద్యార్థునుల నుండి రాఖీలను స్వీకరిస్తారు, ఇది విద్యార్థులతో ఆయన బంధాన్ని చూపిస్తుంది.

**( వ్యాసం సోషల్ మీడియా సేకరణ )**

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ మంగళవారం 19 । ఆగస్టు । 2025





# రెయిన్ రెడ్ అలర్ట్.. బయటకు రావొద్దంటూ పోలీసులకు హెచ్చరికలు




**న్యూఢిల్లీ-నవభూమి:** రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్రను కూడా భారీ వర్షం ముంచెత్తింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు జిల్లాలు పూర్తిగా జలమయమయ్యాయి. తాజాగా పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాయ్‌గఢ్, రత్నగిరి, సతారా, కొల్హాపూర్, పూణె సహా పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చింది. ఇక ముంబై నగరానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. %ఐఎండీ హెచ్చరికలతో ముంబై పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనవసరమైన ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. అవసరమైతేనే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు, సిబ్బంది సూచనలను పాటిస్తూ జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితిలో 100, 112, 103 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆదివారం నగరంలో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. అనేక చోట్ల చెట్లు కూలిపోయాయి. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు.

## నిన్ను మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను.. తమిళనాడు సీఎం స్టాలిన్‌కు శశికళ ఛాలెంజ్



**చెన్నై- నవభూమి:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కు ఏఐఏడీఎంకే మాజీ నాయకురాలు వీకే శశికళ సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీని గెలువనివ్వనని, స్టాలిన్‌కు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వబోనని శపథం చేశారు. అమ్మ జయలలిత తమిళనాడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పటి పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలి. అమ్మ జయలలిత తమిళనాడును ఎంతో అభివృద్ధి చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. నాకు నిద్ర కూడా సరిగా రావడంలేదు. మేం మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితుల వల్ల కలిగే బాధ మాకు మాత్రమే తెలుసు. నిన్ను (స్టాలిన్‌ను) మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను. మరోసారి నువ్వు అధికారంలోకి రాలేవు.' అని శశికళ వ్యాఖ్యానించారు. ఆఖరికి ఏఐఏడీఎంకే ప్రభుత్వంలో కూడా పారిశుద్ధ్య కార్మికులను ప్రైవేటైజ్ చేశారని శశికళ గుర్తుచేశారు. అది కూడా కరెక్టు కాదని అన్నారు. జయలలిత బతికి ఉంటే అలా జరిగేది కాదని చెప్పారు.

## ట్రయాంగిల్ లవ్.. ప్రియురాలితో ఉన్నాడన్న కోపంతో..



**న్యూఢిల్లీ-నవభూమి:** ట్రయాంగిల్ లవ్ స్టోరీ ఓ యువకుడి కొంపముంచింది. యువతి మాజీ ప్రియుడు యువకుడిపై కత్తితో దాడి చేశాడు. కత్తి దాడిలో గాయపడ్డ యువకుడు చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. బెంగళూరు, వ్యాలికావల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన యతీష్, ఓ యువతి ప్రేమించుకున్నారు. అయితే, మనస్పర్థల కారణంగా ఈ ఇద్దరూ విడిపోయారు. బ్రేకప్ తర్వాత ఆ యువతి వేరే యువకుడ్ని ప్రేమించింది.

అతడి పేరు చందన్. ఇద్దరూ కలిసి షికార్లు చేసేవారు. ఈ విషయం యతీష్‌కు తెలిసింది. తన మాజీ ప్రియురాలు వేరే వాడితో తిరగటం తట్టుకోలేకపోయాడు. ఆమె కొత్త ప్రియుడు చందన్‌పై పగ పెంచుకున్నాడు. చందన్‌ను చంపడానికి కుట్ర పన్నాడు. మాట్లాడాలని చెప్పి చందన్‌ను ఓ చోటుకు రప్పించాడు. అక్కడ చందన్‌పై యతీష్, అతడి గ్యాంగ్ దాడి చేసింది. యతీష్ కత్తితో చందన్‌ను పొడిచాడు. అనంతరం అక్కడినుంచి వారంతా పరారయ్యారు. యతీష్ దాడిలో గాయపడ్డ చందన్ తన మిత్రులకు ఫోన్ చేశాడు.

ఏం జరిగిందో చెప్పాడు. అతడి స్నేహితులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లారు. తీవ్ర గాయాలతో పడున్న చందన్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న యతీష్, అతడి గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. ఆందోళనలో విద్యార్థులు, పేరెంట్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈసారి, ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కి సోమవారం ఉదయం బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. విద్యార్థులు, ఉపాధ్యాయులు సహా అందరినీ సురక్షితంగా బయటకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఢిల్లీ ఫైర్ సర్వీస్, పోలీసులు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు స్కూల్‌కు చేరుకుని తనిఖీలు చేస్తున్నాయి. ఈ బెదిరింపు ఒక Gmail ID నుంచి వచ్చిన ఈమెయిల్ రూపంలో ఉందని, దీంతోపాటు మరికొన్ని స్కూళ్లకు కూడా వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**మరికొన్ని స్కూళ్లకు కూడా..**

ద్వారకలోని మరో రెండు స్కూల్స్ మోడరన్ కాన్వెంట్ స్కూల్ (సెక్టార్-4), శ్రీరామ్ వరల్డ్ స్కూల్ (సెక్టార్-10) కూడా ఇలాంటి బెదిరింపు ఈమెయిళ్లు అందాయని తెలిపాయి. ఈ ఘటన ఒక్క ఢిల్లీకే పరిమితం కాదు. గత జూలైలో బెంగళూరులోని 40 ప్రైవేట్ స్కూళ్లకు ఇలాంటి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది.

ఆ ఈమెయిల్‌లో క్లాస్‌రూమ్‌లలో ట్రైనైట్రోటోలుయీన్ (%టీఎన్‌టీ%) అనే పేలుడు పదార్థం అమర్చామని, ఒక్క ఆత్మ కూడా బతకదని భయానకంగా రాసి ఉంది. పిల్లల మృతదేహాలను చూసి తల్లిదండ్రులు బాధపడటం నేను నవ్వుతూ చూస్తానని ఆ ఈమెయిల్‌లో ఉంది. కానీ బెంగళూరులో జరిగిన తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ దొరకలేదు. ఇవి కేవలం బెదిరింపులేనా?: ఇప్పటివరకూ వచ్చిన బెదిరింపులన్నీ నకిలీవని తేలింది. కానీ, ఇలాంటి సంఘటనలు తరచూ జరగడం వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. పిల్లల భద్రత గురించి ఆలోచిస్తే ఈ బెదిరింపులు ఎంత భయానకంగా ఉన్నాయో అర్థం అవుతుంది. మాజీ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (%ఆప్%) నాయకురాలు అతిశీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, %బీజేపీ% నేతృత్వంలోని స్థానిక పరిపాలనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంత భయపడుతున్నారో ఒక్కసారి ఆలోచించండి. ఢిల్లీలో పాలనా విభాగాలూ చేతిలోనే ఉన్నాయి, కానీ పిల్లల భద్రతను కాపాడలేకపోతున్నారని ఆరోపించారు.

అధికారులు ఏం చేస్తున్నారు ?: ప్రతి బెదిరింపునూ సీరియస్‌గా తీసుకుని అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నారు. స్కూళ్లను ఖాళీ చేయడం, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో సోదాలు చేయడం ఇప్పుడు సాధారణ విధానంగా మారింది. ఆదివారం %ఇఖూ% ద్వారకకు వచ్చిన బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారో కనిపెట్టేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్మీ జవాన్‌ను స్తంభానికి కట్టేసి.. టోల్ బూత్ సిబ్బంది దాడి.. వీడియో వైరల్



**మీరట్, నవభూమి:** ఓ సైనికుడితో ఘర్షణదిగిన టోల్ ప్లాజా సిబ్బంది అతడ్ని స్తంభానికి కట్టేసి అతి దారుణంగా వ్యవహరించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు స్పందించారు. కేసు నమోదుచేసి నలుగురు టోల్ బూత్ సిబ్బందిని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన జవాన్ కపిల్ శర్మ ఇండియన్ ఆర్మీ రాజ్‌పుత్ రెజ్మెంట్‌లో పనిచేస్తున్నాడు. ప్రస్తుతం శ్రీనగర్‌లో విధులు నిర్వర్తిస్తోన్న అతడు... సెలవులపై స్వస్థలానికి వచ్చాడు. తిరిగి డ్యూటీకి వెళ్లేందుకు ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు విమానం టిక్కెట్ బుక్ చేసుకుని.. తన సొంతూరు నుంచి ఆదివారం బయలుదేరాడు. తన బంధువుతో కలిసి కారులో వస్తుండగా భుని టోల్ బూత్ దగ్గరకు వచ్చేసరికి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లడం ఆలస్యమైతే ఫ్లైట్ మిస్సవుతుందని ఆందోళన చెందిన కపిల్.. కారు దిగిన టోల్ బూత్ సిబ్బందితో మాట్లాడటానికి వెళ్లాడు. మాటమాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకోవడంతో టోల్ బూత్ సిబ్బంది రెచ్చిపోయారు. జవాన్ కపిల్ శర్మ, అతడి కజిన్‌పై ఐదుగురు కర్రలతో దాడిచేశారు. అంతటితో ఆగకుండా స్తంభానికి బిగించి, చేతులు వెనక్కిలాగి పట్టుకుని.. దుర్భాషలాడుతూ విచక్షణా రహితంగా కొట్టి హింసించారు. ఈ మొత్తం తతంగం అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మీరట్ జిల్లా ఎస్పీ రాకేశ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ.. ఘటనపై కేసు నమోదుచేసినట్టు తెలిపారు. 'ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్న బాధితుడు కపిల్ శర్మ శ్రీనగర్‌లోని తన పోస్ట్‌కు వెళ్తున్నాడు.. ఈ క్రమంలో భౌని టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి.. విమానం తప్పిపోతుందని ఆందోళన చెందిన అతడు కారు దిగిన టోల్ బూత్ వద్దకు వెళ్లి మాట్లాడాడు.. ఈ క్రమంలో సిబ్బంది ఘర్షణకు దిగి దాడిచేశారు.. బాధితుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు ఆధారంగా సరూర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది... సీసీటీవీ ఫుటేజ్, వీడియోలను పరిశీలించిన అనంతర నలుగురు నిందితులను అరెస్ట్ చేశాం.. పరారీలో ఉన్న మిగతావారి కోసం గాలిస్తున్నాం' అని ఎస్పీ అన్నారు. మీడియా నివేదికల ప్రకారం.. తన గ్రామానికి టోల్ ఛార్జీల నుంచి మినహాయింపు ఉందని సిబ్బందితో కపిల్ అనడంతో వారి మధ్య వాగ్వాదం ప్రారంభమైంది. ఇది సైనికుడిపై దాడి

## ఆస్పత్రిలో చేరిన ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్



**ఒడిశా-నవభూమి:** జనతాదళ్ (బీజేడీ) పార్టీ అధ్యక్షుడు, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ హస్పిటల్‌లో చేరారు. వయసు సంబంధిత సమస్యల వల్ల ఆయన ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయనకు భువనేశ్వర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ.. శనివారం రాత్రి పట్నాయక్ ఆరోగ్యం కాస్త విషమించింది. ఆయన నివాసమైన నవీన్ నివాస్‌లోనే వైద్యులు ఆయనకు పరీక్షలు నిర్వహించి.. వైద్యం అందించారు. ఆదివారం నాటికి పరిస్థితిలో మార్పు లేకపోవడంతో.. ఆయనను ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చామని తెలిపారు. నవీన్ పట్నాయక్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని.. ఆయనకు చికిత్స అందిస్తున్నట్లుగా ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మరి కొన్ని గంటల్లోనే ఆయన ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ బులిటెన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇదిలా ఉంటే కొన్ని రోజుల క్రితమే నవీన్ పట్నాయక్ సర్వికల్ ఆర్థరైటిస్ చికిత్సలో భాగంగా ఆపరేషన్ చేయించుకున్నారు. ముంబైలో ఆయనకు సర్జరీ నిర్వహించారు. నవీన్ పట్నాయక్ ఆస్పత్రిలో చేరడంతో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ వార్తల్లో నిలిచారు. పైకా తిరుగుబాటు పాఠ్యాంశాన్ని తొలగించడంపై ఆయన వ్యతిరేకత వ్యక్తం చేస్తూ.. కేంద్ర విద్యాశాఖకు లేఖకు రాశారు. ఒడిశా వీరత్వానికి పైకా తిరుగాబాటు నిదర్శనం అని.. అలాంటి ఘట్టాన్ని ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి తొలగించడం సరికాదంటూ ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. బ్రిటీష్ పాలన కాలంలో అనగా 1817లో నాటి ఆంగ్లేయ పాలకులకు వ్యతిరేకంగా పైకా తిరుగుబాటు జరిగింది. సిపాయిల తిరుగుబాటుకు 40 ఏళ్ల ముందే పైకా తిరుగుబాటు జరిగిందని.. అలాంటి ఘట్టాన్ని ఎందుకు పాఠ్యాంశంగా తొలగించారని ఆయన కేంద్రానికి రాసిన లేఖలో ప్రశ్నించారు. పైకా తిరుగుబాటుదారుల పాఠ్యాంశాన్ని తిరిగి చేర్చాలని కోరారు.

ఇక 2024 ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో నవీన్ పట్నాయక్ అధ్యక్షుడిగా ఉన్న బీజేడీ ఘోర పరాభవం చవి చూసింది. 147 అసెంబ్లీ స్థానాలున్న ఒడిశాలో బీజేపీ ఏకంగా 78 స్థానాల్లో విజయం సాధించింది. బీజేడీ 51 సీట్లుకు మాత్రమే పరిమితమైంది. స్వయంగా నవీన్ పట్నాయక్ ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఓడిపోయారు.

ఆయన కాంతాబంజి, హింజాలి రెండు చోట్ల పోటీ చేశారు. అయితే హింజాలిలో విజయం సాధించారు. కానీ మరో నియోజకవర్గం అయిన కాంతాబంజిలో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు.

## అమెరికా ఆంక్షల నడుమ రష్యా గ్యాస్ కంపెనీల పరిస్థితి ఇది!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉక్రెయిన్ - రష్యా యుద్ధం అవిరామంగా కొనసాగుతోన్న వేళ, ఆ యుద్ధాన్ని ఎలాగైనా ఆపాలని అమెరికా అధ్యక్షుడు విశ్వప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ లో శాంతి చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో రష్యాలోని సహజవాయువు కేంద్రం నుంచి రెండు ట్యాంకర్లు కొనుగోలుదార్లను వెతుక్కుంటూ ఆసియాకు బయలుదేరిన విషయం తాజాగా తెరపైకి వచ్చింది. అవును... అమెరికా ఆంక్షలకు గురైన రష్యాలోని ఓ సహజవాయువు కేంద్రం నుంచి రెండు భారీ నౌకలు కొనుగోలుదార్లను వెతుక్కుంటూ ఆసియాకు బయల్దేరాయి. బ్లూమ్ బెర్గ్ సంకలనం చేసిన షిప్-ట్రాకింగ్ డేటా ప్రకారం.. సైబీరియాలోని ఆర్కిటిక్ ఎల్.ఎన్.జీ - 2 ప్లాంట్ నుండి సరుకులను మోసుకెళ్తున్న ఐరిస్, వోస్కోడ్ నౌకలు ఉత్తర సముద్ర మార్గం ద్వారా ఆసియాకు ప్రయాణించడం ప్రారంభించాయి నోవాటెక్ పీజేఎస్సీ నేతృత్వంలోని ఆర్కిటిక్ ఎల్.ఎన్.జీ - 2, 2030 నాటికి ఎల్.ఎన్.జీ. ఎగుమతులను మూడు రెట్లు పెంచాలనే రష్యా ప్రణాళికలకు కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సమయంలో యూరప్ లోని ప్రధాన సాంప్రదాయ కొనుగోలుదారులకు పైప్ లైన్ అమ్మకాలు గణనీయంగా తగ్గిన తర్వాత కొత్త గ్యాస్ మార్కెట్లను ఉపయోగించుకుంటుంది. వాస్తవానికి ఆర్కిటిక్-2 ప్లాంట్ గత వేసవిలో సుమారు ఎనిమిది కార్గోలను ఎగుమతి చేసింది. అయితే... అక్టోబర్ నాటికి మంచు తీవ్రం కావడంతో కొనుగోలుదారులు దొరక్క ఉత్పత్తి నిలిపివేసింది. ఈ ప్లాంట్ పై బైడెన్ కార్యవర్గం ఆంక్షలు విధించిన తర్వాత ఈ ప్లాంట్ జూన్ లో లోడింగ్ ను తిరిగి ప్రారంభించింది.. కానీ, ఇంకా దిగుమతి సౌకర్యం వద్ద ఏ కార్గోను డాక్ చేయలేదు. ఈ నేపథ్యంలో ఇక్కడినుంచి ఆసియాకు బయల్దేరిన నాలుగు నౌకలు కొనుగోలు దారులను వెతుక్కొంటూ ఆసియాకు బయల్దేరాయి. అవి చివరికి కొనుగోలుదారులను కనుగొంటాయో లేదో అనేది అస్పష్టంగా ఉన్న పరిస్థితి. ఈ సమయంలో మంచుతో నిండిన జలాల్లో సైతం ప్రయాణించగల నౌకలతో సహా దాదాపు డజను నౌకలను ఆర్కిటిక్ ఎల్.ఎన్.జీ - 2 కు సేవలందించడానికి నియమించారు. కాగా... రష్యా నుంచి చమురు, సహజవాయువు అత్యధికంగా కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్, చైనా ముందు వరుసలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ విషయంలో భారత్ పై అమెరికా పెనాల్టీలు విధించిన విషయం తెలిసిందే. అందుకు వారు చెబుతున్న కారణం...ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని! మరోవైపు రష్యా నుంచి చమురు కనుగోలు చేసే విషయంలో చైనాపై మాత్రం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మెతక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ విషయంపై తాజాగా స్పందించిన యూఎస్ విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో.. చైనాపై ద్వితీయ ఆంక్షలు విధిస్తే ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని.. అందుకే ఈ విషయంలో చైనాపై మాత్రం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని సమర్థించుకున్నారు.

# దేశాన్ని వీడుతున్న మేధావులు!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశం నుంచి మేధావులు, ప్రతిభావంతులు విదేశాలకు వలస వెళ్లడం అనేది ప్రస్తుత కాలంలో తీవ్రమైన చర్చనీయాంశంగా మారింది. ఈ సమస్యను "బ్రెయిన్ డ్రెయిన్" లేదా మేధోవలస అంటారు. ఇది కేవలం పెట్టుబడిదారులకు మాత్రమే పరిమితం కాకుండా, ఇంజినీర్లు, డాక్టర్లు, ర్యాంకర్ల వంటి ప్రతిభావంతులూ విదేశాలకు వెళ్తున్నారు. దీనివల్ల దేశం ఏటా సుమారు 2 బిలియన్ డాలర్ల మేధస్సును కోల్పోతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితి దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా పరిణమిస్తుంది. %ూశ్రీంశీ =ఖుం% - చంద్రబాబు సర్కారు అదిరి పోయే ప్లాన్.. వైసీపీ ఇప్పుడేం చేస్తుందో? - మేధోవలసకు ప్రధాన కారణాలు ఈ మేధోవలసకు పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి అవినీతి - రెడ్ టేపిజం. ప్రభుత్వ వ్యవస్థల్లో ఉన్న అవినీతి, పనిలో జాప్యం (రెడ్ టేపిజం) ప్రతిభావంతులకు నిరాశ కలిగిస్తున్నాయి. తమ ప్రతిభకు సరైన గుర్తింపు, అవకాశం లభించదని భావించినప్పుడు, వారు పారదర్శకంగా ఉండే విదేశీ వ్యవస్థల వైపు మొగ్గు చూపుతారు. దేశంలో ఉన్నతమైన విద్యావంతులకు, ప్రతిభావంతులకు తగిన ఉద్యోగావకాశాలు, పరిశోధనా సౌకర్యాలు లేకపోవడం ఒక ముఖ్య కారణం. ముఖ్యంగా పరిశోధన, అభివృద్ధి రంగంలో ఇంకా చాలా లోటు ఉంది. విదేశాల్లో లభించే ఉన్నత జీవన ప్రమాణాలు, మంచి వేతనాలు, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కూడా యువతను ఆకర్షిస్తున్నాయి. కొందరు ప్రతిభావంతులు, తమకు తగిన అర్హతలు ఉన్నప్పటికీ, రిజర్వేషన్ల కారణంగా మంచి అవకాశాలను కోల్పోతున్నామని భావిస్తున్నారు. ఇది వారిలో అసంతృప్తిని పెంచి, విదేశాలకు వెళ్లేలా ప్రోత్సహిస్తుంది. అయితే, దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రతిభ ఉంటే రిజర్వేషన్లు అడ్డంకి కావని, సొంత మార్గాలను అన్వేషించుకోవచ్చని మరికొందరు వాదిస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - ఆపరేషన్ సిందూర్ వేళ పాక్ యుద్ధ నౌకల పలాయనం ఇదే! -దేశానికి నష్టం మేధోవలస వలన దేశానికి జరిగే నష్టం అపారమైనది. విద్య, నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతుంది. కానీ ఆ పెట్టుబడుల వల్ల అభివృద్ధి చెందిన ప్రతిభ విదేశాలకు తరలిపోతే, దాని ప్రయోజనాలు ఆ దేశాలకు దక్కుతాయి. ఇది మన దేశ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుంది. దేశాభివృద్ధికి అవసరమైన ఆలోచనలు, ఆవిష్కరణలు, నైపుణ్యం దేశం వెలుపల ఉండిపోతాయి. - పరిష్కార మార్గాలు ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం.. సమాజం ఉమ్మడిగా కృషి చేయాలి. కొన్ని పరిష్కార మార్గాలు.. ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లు, వ్యాపార అనుమతుల్లో పారదర్శకతను పెంచడం ద్వారా అవినీతిని తగ్గించవచ్చు. ప్రతిభావంతులను గుర్తించి, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలి. పరిశోధన, ఆవిష్కరణలకు మరింత నిధులు కేటాయించాలి. దేశీయంగా కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు గల ఉద్యోగావకాశాలను సృష్టించాలి. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి. ఈ చర్యలు తీసుకుంటేనే, దేశంలోని ప్రతిభావంతులు దేశంలోనే ఉండి, అభివృద్ధికి దోహదపడతారు. మేధోవలసను అరికట్టి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం మన అందరి బాధ్యత.

## చాట్ జీపీటీ ఎఫెక్ట్... ఓ జంటకు ఇది మామూలు చేదు అనుభవం



**వాషింగ్టన్-నవభూమి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు సలహా కోసం చాట్ బాట్ లను ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ చాట్ జీపీటీని నమ్మి కొత్త సమస్యలు కొని తెచ్చుకున్న స్పానిష్ ఇన్ ఫ్లుయెన్సర్ జంట.. తమ అనుభవాలను కన్నీటితో పంచుకున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అవును... ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు సలహా కోసం చాట్ బాట్ లను ఉపయోగిస్తున్న నేపథ్యంలో ఓ స్పానిష్ ఇన్ ఫ్లుయెన్సర్ జంట ప్రయాణ సలహా కోరిన తర్వాత తమ విమానాన్ని కోల్పోయింది. ఈ అనుభవం తర్వాత తన పరిస్థితిని వీడియో రూపంలో పంచుకుంది. ఈ సందర్భంగా... రోజువారీ పనులు, సలహాలకు ఏఐ-ఆధారిత చాట్ బాట్ లపై ఆధారపడోద్దని సలహా ఇచ్చారు. ఇప్పుడు వైరల్ అవుతున్న వీడియోలో.. మేరీ కాల్డాస్ విమానాశ్రయంలో ఆమె ప్రియుడు అలెజాండ్రో సిడ్ ఆమెను ఓదార్చడానికి ప్రయత్నిస్తుండగా ఏడుస్తున్నట్లు చూడవచ్చు. ఈ సమయంలో వీసా అవసరం లేదని ఏఐ తమకు చెప్పిందని, ప్యూర్టో రికోను సందర్శించడానికి ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఫర్ ట్రావెల్ ఆథరైజేషన్ (ఈ.ఎస్.టీ.యే) అవసరమని హెచ్చరించడంలో విఫలమైందని ఆమె అన్నారు. తీరా విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, ఈ.ఎస్.టీ.యే లేకుండా విమానం ఎక్కలేమని ఎయిర్ లైన్ సిబ్బంది వారికి చెప్పారు. ఈ సందర్భంగా ఆ జంట తమ ఆగ్రహాన్ని కన్నీటితో వ్యక్తం చేసింది. కాగా... ఏఐ చాట్ బాట్ లను ఉపయోగించడం వల్ల దెబ్బ తినడం, తీవ్ర ఇబ్బందులు కొని తెచ్చుకోవడం ఇదే మొదటిసారి కాదు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ జర్నల్స్ లో ప్రచురితమైన ఒక కేసు నివేదిక ప్రకారం.. టేబుల్ సాల్ట్ ప్రతికూల ఆరోగ్య ప్రభావాల గురించి చదివిన తర్వాత, తన ఆహారం నుండి ఉప్పును ఎలా తొలగించాలో చాట్ జీపీటీని అడిగిన తర్వాత 60 ఏళ్ల వ్యక్తి ఆసుపత్రి పాలయ్యాడు. ఇందులో భాగంగా... అతను చాట్ జీపీటీని సంప్రదించిన తర్వాత సోడియం క్లోరైడ్ (ఉప్పు) ను సోడియం బ్రోమైడ్ తో భర్తీ చేశాడు. వాస్తవానికి ఇది 1900ల ప్రారంభంలో మందులలో సాధారణంగా ఉపయోగించే పదార్థం కాగా.. ఇప్పుడు పెద్ద పరిమాణంలో విషపూరితమైనదిగా గుర్తించబడిందని నివేదిక తెలిపింది. సో... బీ కేర్ ఫుల్ విత్ దిస్ అన్నమాట!

## 'గూగుల్ ఇంటర్వ్యూలు'... సుందర్ పిచాయ్ నుంచి కీలక అప్ డేట్!



**వాషింగ్టన్-నవభూమి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత చాలా మారిపోతున్నట్లే.. మోసాలు పెరిగిపోతున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా గూగుల్ ఇంటర్వ్యూల్లో మోసాలకూ ఏఐ ఒక సాధనంగా మారిందని చెబుతున్నారు. మరోవైపు ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థుల్లో 50% కంటే ఎక్కువ మంది ఏఐ సాయంతో మోసం చేస్తున్నారని నివేదిక వెల్లడించింది. ఈ సమయంలో సుందర్ పిచాయ్ నుంచి కీలక అప్ డేట్ తెరపైకి వచ్చింది. అవును.. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థుల్లో 50% కంటే ఎక్కువ మంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ సాయంతో మోసం చేస్తున్నారని నివేదికలు వచ్చిన వేళ సుందర్ పిచాయ్ నుంచి కీలక అప్ డేట్ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. వర్చువల్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు జరుపుతుంటే, నమ్మదగిన వ్యక్తులు సంస్థలోకి రావడం లేదని గూగుల్ సీఈఓ అభిప్రాయం వ్యక్తం చేశారు. అందువల్ల గూగుల్ లో మళ్లీ పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సుందర్ పిచాయ్ వెల్లడించారు. ప్రధానంగా... మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నిర్ధారించుకోవడంకోసం, అభ్యర్థులను కనీసం ఒక విడత పర్సనల్ ఇంటర్వ్యూలతో పరీక్షించాలని గూగుల్ యోచిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన గూగుల్ వైస్ ప్రెసిడెంట్ బ్రియాన్ ఓంగ్.. గూగుల్ గతంలో ఆన్ లైన్ ఇంటర్వ్యూలను ఎందుకు ఇష్టపడిందంటే.. ప్రాథమిక సవాలును ఎదుర్కోవడం ఇష్టం లేకపోవడం వల్లే అని అంగీకరించారు. ఇదే సమయంలో ఈ సమస్య కేవలం గూగుల్ కే పరిమితం కాలేదని, పరిశ్రమ వ్యాప్త సంక్షోభంగా మారుతున్న ఈ సమస్యను పరిష్కరించడానికి మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. వాస్తవానికి వర్చువల్ ఇంటర్వ్యూలు రెండు వారాల పాటు వేగంగా షెడ్యూల్ చేయడం సులభమని చెప్పిన ఆయన.. దీంతో శ్రమ, సమయం, వ్యయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. అయితే ఆన్ లైన్ ఇంటర్వ్యూ ప్రక్రియలో ఏఐ ఇప్పుడు ఎలా ప్రభావం ఎక్కువవుతుండటంతో దాన్ని సమగ్రంగా పర్యవేక్షించడానికి కచ్చితంగా ఇంకా ఎక్కువగా దీనిపై పని చేయాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.




## గడ్డల్ని కరిగించే కంద ఆకులు

సంస్కృతంలో కందకు 'సూరణం', 'వేరు వెల్లకి' అనే పేర్లు ఉన్నాయి. శూరుడిలా పోరాడేది కాబట్టి ఈ దుంపను సూరణం అంటారు. ఆయుర్వేద గ్రంథాల ప్రకారం- కడుపులో పెరిగే గడ్డలు, ఏలిక పాములపై ఇది పోరాడుతుంది. భౌగోళికంగా చూస్తే - కంద మొక్క దక్షిణాదివారి స్వంతం. ఉష్ణ ప్రాంతాల్లో ఎక్కువగా పెరిగే మొక్క ఇది! భారతదేశం మొత్తం మీద తెలుగు నేలపైన పెరిగే కందకు ప్రసిద్ధి ఎక్కువ. పూర్వం వానప్రస్థాశ్రమంలో కంద మూలాలు తింటూ జీవించేవారని చెప్పేవారు. కంద మూలాలంటే సాధారణ అర్థంలో దుంపకూరలని! కంద అనేది సంస్కృత పదం, దుంప అనేది తెలుగు. ఈ రకంగా చూస్తే కంద లాంటి దుంప కూరలు, ఇతర ఉడకబెట్టిన దుంపలు తింటారని అర్థం. ఇక కంద ఆకులు వెడల్పుగా పెద్దవిగా రెమ్మలురెమ్మలుగా ఉంటాయి. వీటిలో ఎ- విటమిన్, ప్రొటీన్లు, ఫైబర్ ఉంటాయి. ఇక కంద వల్ల కలిగే లాభాలేమిటో చూద్దాం.. కంద ఆకులకు వేడి చేసే స్వభావం ఉంటుంది. అయితే ఈ స్వభావం వల్ల కంద ఆకులు శరీరంలోని ఉన్న దోషాలను పోగొడతాయి. కఫదోషం వల్ల కలిగే వ్యాధులు ఉన్నవారికి ఈ ఆకులను వండిపెట్టవచ్చు.ఒకప్పుడు బోదవ్యాధి ఎక్కువగా ఉండేది. ఆ సమస్య ఉన్నవారికి కంద మంచి ఔషధం.కంద కాడల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి పొట్టను మృదువుగా చేస్తాయి. కంద ఆకులను ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువగా తింటారు. అయితే లేత కంద ఆకులను తింటేనే మంచిది. ముదురు ఆకుల్లో ఆగ్జలైట్ క్రిస్టల్స్ ఎక్కువగా ఉంటాయి. ముదురు ఆకులను నేరుగా తింటే కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. ఒకవేళ ముదురు ఆకులను తినాలనుకొనేవారు ఆకులను శుభ్రపరచి, సన్నగా తరిగి, మజ్జిగలో వేసి బాగా మెత్తపడేదాకా ఉడికించాలి



# యాదోంకీ బారాత్



జ్ఞాపకం మనసు పొరల్లో రికార్డ్ చేసిన ఓ సందర్భం మాత్రమే కాదు. అలా ఉండేందుకు మెదడేమీ హార్డ్ డిస్క్ కాదు. జ్ఞాపకంతోపాటు దాని తాలూకు ఉద్వేగాలు కూడా నిలిచి ఉంటాయి. రంగు, రుచి, వాసనలు తోడవుతాయి. తొలి జ్ఞాపకమైన అమ్మ చీర దగ్గర్నుంచీ, ప్రియురాలి ఎడబాటు వరకూ ఇష్టమైన హొటల్లో ఇడ్లీ సాంబార్ నుంచి చివరిసారి తిరుపతికి వెళ్లిన ట్రైన్ వరకూ అన్నీ అద్భుతమైన జ్ఞాపకాలే! వాటిని తలుచుకుంటే ఏదో తృప్తి. ఆనాటి బాధ కూడా తెలియని సంతృప్తిని ఇస్తుంది. గత సంతోషాన్ని తలుచుకున్న కొద్దీ అది రెట్టింపవుతుంది.

ఆలోచిస్తే ఆ జ్ఞాపకాలకు కూడా మనతోపాటు ఓ సమాంతర జీవితం ఉంటుందేమో! అవమానపడిన చోటే గౌరవం దక్కితే ఓ అద్భుతమైన ముగింపు దక్కినట్టే కదా! శ్రమకోర్చి పెంచిన పిల్లలే మనల్ని పసిపాపల్లా సాకితే ఓ వలయం పూర్తయినట్టే కదా! అందుకే ఈ నోస్టాల్జియా గురించి ఓసారి మాట్లాడుకుందాం. సాధారణంగా నోస్టాల్జియా అంటే సానుకూలమైన జ్ఞాపకాలే అన్న అభిప్రాయం ఉంటుంది. కానీ ప్రతి ముఖ్యమైన గురుతూ పదిలమే. మన ఉనికిలో భాగమయ్యే ఆ జ్ఞాపకాలు మన వ్యక్తిత్వం మీదా, ఆరోగ్యం మీదా అనూహ్యమైన ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. మరి ఆ జ్ఞాపకాలే లేని పరిస్థితులు వచ్చేస్తే ఎలా? అదీ ఆలోచించాల్సిందే!

**దూరంగా**

ఉన్న అమ్మకు ఫోన్ చేయాలంటే సెంటర్‌కి వెళ్లి పావుగంట లైన్లో నిలబడే రోజులవి. కరెంటు బిల్లు కట్టాలంటే ఒక పూట సెలవు పెట్టాల్సిన కాలమది. కావాల్సిన పాట కోసం టేప్ రికార్డరులో ఫాస్ట్ ఫార్వార్డ్ నొక్కుతూ, ఆ వేగానికి టేపు వదిలేస్తే పెన్సిల్‌తో తిప్పుతూ, నచ్చిన పాట పదిసార్లు విన్నాక అరిగిపోతే మనసు విరిగినంత బాధపడే పరిస్థితులవి. అర్ధరాత్రి ఆకలేస్తే వండుకోవడమే నో స్విగ్గీ! ఊరి చివరికి వెళ్లాలంటే రిక్షావాడితో బేరం ఆడటమే నో ఓలా! సినిమాకి వెళ్లాలంటే ఫంక్షన్ లాంటి సందడి, కొత్తబట్టలు కావాలంటే టైలరే సెలెబ్రిటీ.

వినాయకచవితి పందిళ్లలో నోరు తెరుచుకుని చూసిన సినిమాలు, దూరదర్శన్ చిత్రలహరిలో ప్రకటనల మధ్య ఇరుక్కున్న పాటలు ఇవన్నీ అప్పట్లో అసౌకర్యంగానో, కాలయాపనగానో తోచేవి! కానీ ఇప్పుడవే మధుర జ్ఞాపకాలుగా మారిపోయాయి. రోజులు గడుస్తున్న కొద్దీ ఇలాంటి అనుభూతులు తగ్గిపోతున్నాయా 1990-2010 మధ్య పుట్టిన జెన్ జి దే ఈ నోస్టాల్జియాలో ఆఖరి తరమా అంటే అవునన్నట్టుగానే జవాబులు వినిపిస్తున్నాయి.

**ఇలా పనిచేస్తుంది!**

మన నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న విషయాలను మర్చిపోవడానికి కారణం మెదడులో ఉపయోగపడే జ్ఞాపకాలను దాచుకునే ప్రయత్నం. ఇలాంటి సందర్భాలలో మరపు ఓ వరం. అదే లేకపోతే మెదడు పేకాట కౌంట్లతోను, గత ఏడాది కరెంటు బిల్లులతోను నిండిపోతుంది. మన జ్ఞాపకాలలో అనుభూతిపరమైన వాటిని తిరిగి గుర్తుచేసుకోవడం ఓ సాధారణ ప్రక్రియ కాదు. మన కార్ నెంబర్ ఎంత? మన టీవీ కంపెనీ ఏంటి?%ా%



లాంటి విషయాల్లాగా, అవి ఓ డేటా రూపంలో బయటకు రావు. మన మెదడులోని హిప్పోకేంపస్, వెంట్రల్ స్ట్రేటం, సబ్‌స్టాన్షియా నిగ్రా అనే భాగాలు కలిసి ఈ నోస్టాల్జియా అనుభూతిని కలిగిస్తాయని తేలింది. నోస్టాల్జియా అందరిలోనూ ఒకేలా ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తరచూ ఈ అనుభూతిని పొందే లక్షణాన్ని ట్రెయిట్ నోస్టాల్జియాగా పేర్కొంటారు. ఓ నాలుగు సిద్ధాంతాల ద్వారా ఈ స్థాయిని అంచనా వేసే ప్రయత్నం చేస్తారు.

ఇక ఓ వ్యక్తి నోస్టాల్జియాను అనుభూతి చెందడం వెనుక ఉన్న ఉద్దేశాల మీద కూడా చాలా పరిశోధనలే జరిగాయి. కొందరు తమ సామాజిక బంధాలను మెరుగుపర్చుకునేందుకు వ్యక్తులు, అనుబంధాలకు సంబంధించిన జ్ఞాపకాలను నెమరువేసుకుంటారనీ, కొందరు విఫల జీవితాన్ని కప్పిపుచ్చుకునేందుకు గతకాలపు చిన్నచిన్న విజయాలను తల్చుకుంటూ ఉంటారనీ చెబుతారు. అలాగే అనుభూతులను గుర్తు చేసుకునే విధానంలోనూ భిన్నరకాలు కనిపిస్తాయి. కొందరు గతకాలాన్ని తల్చుకుంటే కొందరు తమ వ్యక్తిగత జీవితాన్ని జ్ఞప్తి చేసుకుంటారు.

ఎన్ని లాభాలో!

జ్ఞాపకం, అనుభూతి, ఆలోచన, ఉద్వేగం ఇవన్నీ మానసికమైనవిగా మనకి తోచవచ్చు. కానీ, ఇదంతా కూడా హార్మోన్లు ఆడే ఆటే అన్నది శాస్త్రవేత్తల మాట. కాబట్టి నోస్టాల్జియా వల్ల ఏర్పడే రసాయనిక చర్యలు మన మనసు మీదా, వ్యక్తిత్వం మీదా, తప్పకుండా సానుకూలమైన ప్రభావం చూపిస్తాయని నమ్మాల్సిందే. వాటిలో కొన్ని

'గతంలో ఇలా ఉండేవాడిని' అనే ఆలోచన వర్తమానంలోనూ మంచి అలవాట్లను ప్రేరేపిస్తుందని కొన్ని పరిశోధనలు నిరూపించాయి. కొందరు తాము యవ్వనంగా ఉన్న రోజుల్ని తల్చుకుని అదే స్థాయి ఆరోగ్యాన్ని నిలిపి ఉంచుకునేందుకు వ్యాయామం, ఆహారాల విషయంలో జాగ్రత్త పడటాన్ని ఇందుకు ఉదాహరణగా పేర్కొంటున్నారు.

హడావుడిగా సాగిపోయే జీవితంలో సామాజిక నైపుణ్యాలు తగ్గిపోతున్నాయి. కలిసి పెరిగిన మిత్రులను, చిన్నప్పటి వేడుకల్లో కలుసుకున్న బంధువులను, మన ఇరుగుపొరుగు ఉండి వెళ్లినవారిని ఇలా పాత బంధాలను మళ్లీ గుర్తుచేసుకుని, వారితో అనుబంధాన్ని తిరిగి బలపర్చుకునేందుకు నోస్టాల్జియా ఉపయోగపడుతుందట.

నోస్టాల్జియా అంటే కేవలం జ్ఞాపకం మాత్రమే కాదు నాటి సందర్భాన్ని తిరిగి ఊహించుకునే ప్రయత్నం చేయడం. ఇక్కడ గత అనుభవంతోపాటు అనుభూతి ఉంటుంది. అందుకే తరచూ నోస్టాల్జియాకు ప్రయాణించేవారిలో సృజన పాళ్లు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

కొవిడ్ లాంటి విషమ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఉపయోగపడిన అంశాల్లో నోస్టాల్జియా ఒకటని తేలింది. గతాన్ని తల్చుకుంటే, మళ్లీ పరిస్థితులు అలాంటి స్థితికి చక్కబడతాయనే ఆశతో చాలామంది జీవించారు. కొవిడ్ ముగిసిన తర్వాత చాలామంది తమకు ఇష్టమైన ప్రదేశాలకు వెళ్లేందుకు క్యూ కట్టడానికి మేల్కొన్న నాటి అనుభూతులే కారణమని పేర్కొన్నారు.

ఒత్తిడిగా ఉన్నప్పుడో, జీవితంలో నిరాశ పెరిగిపోయినప్పుడో%ా% గతకాలపు మధురస్మృతులను నెమరువేసుకుంటే మూడ్ మారిపోతుందని మానసిక నిపుణుల మాట. ఆ సందర్భంలో వెలువడే డోపమైన్ హార్మోన్ బాధను దిగమింగేంతటి సంతోషాన్ని అందిస్తుందని సూచిస్తున్నారు.

ఆశ్చర్యంగా అనిపించినా మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటంలో నోస్టాల్జియాది ప్రధాన పాత్ర. ఆ పండుగల అనుభూతులు, గతచరిత్ర వైభవం, తరతరాలుగా ప్రత్యేకంగా నిలుస్తున్న అలవాట్లు వీటన్నిటినీ గర్వకారణంగా ముందుకు తీసుకువెళ్లేందుకు నోస్టాల్జియా ప్రేరణగా నిలుస్తుంది.



ఈ జాబితా ఇక్కడితో ఆగేది కాదు. నోస్టాల్జియా మన ఉనికికి బలాన్నిస్తుందనీ, నేను భిన్నమైనవాడిననే ఆత్మవిశ్వాసానికి ఆలంబనగా నిలుస్తుందనీ, ఇతరులను కూడా అర్థం చేసుకోగల సహానుభూతిని పెంచుతుందనీ ఇలా చాలా లాభాలే పేర్కొంటున్నారు.

**ఎందుకు తగ్గిపోతున్నది!**

ఇప్పటి తరానికి అన్నీ దొరుకుతున్నాయి. కానీ, దక్కినవాటికి ఎంత సంతృప్తి లభిస్తున్నందంటే కాస్త ఆలోచించాల్సిందే. ఉరుకుల పరుగుల జీవితంలో తన గతంలోకి ప్రయాణించే వెసులుబాటు కూడా ఉండటం లేదు. ఆ మాటకు వస్తే ఏ రోజుకారోజే అన్నట్టు జీవితం సాగిపోతున్నది. ఈ హడావుడికి తోడు మరిన్ని కారణాలూ ఉన్నాయి.

అనుకున్నది అరచేతిలో: ఒకప్పుడు ఏదన్నా కావాలంటే ఎదురుచూడాల్సి వచ్చేది. టెలిఫోన్ కనెక్షన్ దగ్గర్నుంచీ మెయిల్ డౌన్లోడ్ వరకూ అన్నిటికీ ఓపిక పట్టాల్సి వచ్చేది. ఎదురుచూపుల ఫలితం కచ్చితంగా గుర్తుండిపోయేది. కానీ ఇప్పుడు ఏది కావాలంటే అది ఎలా కావాలంటే అలా అన్నీ అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. ఓటీటీ, హొం డెలివరీ, ఆన్‌లైన్ షాపింగ్‌తో అనుకున్నది వెంటనే అరచేతిలో వాలిపోతున్నది. దాంతో అదెంత విలువైనదైనా.. వినియోగం వరకే దాని ప్రాధాన్యం పరిమితం అవుతున్నది.



ఎంపికలు: ప్రపంచీకరణ జీవితాన్ని మార్చేసింది. ఒక టీవీని పాతిక వేలు పెట్టయినా కొనవచ్చు, పాతిక లక్షలు పెట్టాల్సిన టీవీలూ అందుబాటులోకి వచ్చాయి. ఫోన్, అపార్ట్‌మెంట్, ఫ్రిజ్, నగలు, కారు ఇలా ప్రతిదానిలోనూ ఎంపికలు పెరిగిపోతున్నాయి. దాంతో ఏ వస్తువు కొన్నా, ఏ అనుభూతిని సొంతం చేసుకున్నా అది సంతృప్తిని కలిగించడం లేదు సరికదా%ా% రాజీపడాల్సి వచ్చిందే అన్న లోటే మిగులుతున్నది. ఇంటికి వచ్చిన వస్తువులు జ్ఞాపకాలుగా కాకుండా స్తోమతకు చిహ్నాలుగా మారిపోతున్నాయి.


ఓపిక ఏది: ఒకప్పుడు చిన్న మెయిల్ ఓపెన్ అయ్యేందుకు కూడా చాలాసేపు పట్టేది. ఇప్పుడు జీబీల కొద్దీ వీడియోలు కూడా చిటికెలో డౌన్లోడ్ అవుతున్నాయి. నెట్ స్పీడ్‌కి సమాంతరంగా పిల్లల్లో సహనం కూడా తగ్గుతుందనేది ఓ గమనింపు. వాళ్లు చూడాలనుకున్నది 30 సెకన్లలోనే చూసేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇది 15 సెకన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ తరహా మనస్తత్వంలో అనుభూతి స్థానంలో అలజడి రాజ్యమేలుతున్నది. ఫోన్ చూడకుండా ఒక్క క్షణం కూర్చోవడం అంటే సమయాన్ని వృథా చేసుకోవడం అనే ఆలోచన బలపడుతున్నది.

విశ్వమానవుడు: గ్లోబల్ విలేజ్ నేపథ్యంలో ఇది నా ఇల్లు, నా ఊరు, నా ఇరుగుపొరుగు, నా భాష అనే భావన బలహీనపడిపోతున్నది. ఎక్కడ అవకాశాలున్నా రెక్కలు కట్టుకుని ఎగిరిపోవడం, కొత్తకొత్త పరిస్థితులకు సర్దుకుపోవడం, మమకారాలు తగ్గించుకోవడం తప్పనిసరిగా మారింది. ఇలాంటి పరిస్థితుల వల్ల 'నేను, నాది' అనే భావన కూడా బలహీనపడిపోతున్నది. తన ఉనికే ప్రశ్నార్థకమైన నేపథ్యంలో మనిషి త్వరగా కుంగుబాటుకు లోనవుతున్నాడని పరిశోధనలు తేల్చాయి.

అబండెన్స్ ఆఫ్ మెమరీస్: గ్లోబలైజేషన్ నేపథ్యంలో మనకు ఓ మంచి అనుభూతిని కల్పించేందుకు మార్కెట్ శతవిధాలా ప్రయత్నిస్తున్నది. సినిమా హాల్ దగ్గర్నుంచీ, సెల్‌ఫోన్ వరకూ వీలైనన్ని సౌలభ్యాలతో మనల్ని ఆకట్టుకుంటున్నాయి. సహజీవనం సహజమైపోతున్నది. ఈ అనుభవాల ఉప్పెనలో కొట్టుకుపోతూ స్పష్టమైన నోస్టాల్జియా లేకుండా సాగిపోతున్నాడు ఇప్పటి మనిషి.

వేగంగా మార్పులు: ఉత్తరాలు, టెలిగ్రాం, డయల్ ఫోన్, బటన్ ఫోన్, వైర్‌లెస్, పేజర్, 2జీ, 3జీ, స్మార్ట్‌ఫోన్ కేవలం ఫోన్ల విషయంలోనే కాదు వాహనాలు, జీతాలు, టీవీలు ఇలా అన్ని అంశాల్లోనూ ఒకప్పటి తరంలో మార్పులు ఇలా అంచెలవారీగా జరిగేవి. కానీ ఇప్పుడు ఊహ తెలుస్తూనే, నేరుగా తుదిదశలో ఉన్న ఉత్పత్తిని చేతిలోకి తీసుకుంటున్నారు పిల్లలు. దాంతో ఓ ప్రయాణం కోసం, వార్త కోసం, టీవీ కోసం ఎంత శ్రమించేవారమో వారికి తెలియడం లేదు. అవే నోస్టాల్జియాకు కీలకం కదా! ఇవేనా! సోషల్ మీడియా మనకు వైరస్‌లా సోకి వదలడం లేదు, పట్టణీకరణతో పల్లెల స్వచ్ఛమైన అనుభవాలు మాయమైపోయాయి, చిన్న కుటుంబాలతో బంధాలు చెదిరిపోయాయి ఇలాంటి సవాలక్ష కారణాలు నోస్టాల్జియాను దూరం చేసేసేవే.

# మహిళలూ అందుకోసం ఆర్టిఫిషియల్ లూబ్రికేంట్స్ వాడుతున్నారా..?




ఆకలి, దప్పికల తర్వాత మనిషి జీవితంలో అత్యంత ప్రాధాన్యం ఉన్నది శృంగారానికే. ఎందుకంటే శృంగారం సృష్టి కార్యం. అయితే ఈ విషయంలో చాలామంది చాలా రకాల సమస్యలు ఎదుర్కొంటుంటారు. పురుషుల్లో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అంగస్తంభన, శీఘ్ర స్కలనం లాంటి సమస్యలు ప్రధానంగా వినిపిపిస్తాయి. మహిళల్లో ముఖ్యంగా మోనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో సహజ లూబ్రికెంట్స్ విడుదల కావు. దాంతో శృంగార సమయంలో వారు తీవ్రమైన నొప్పిని అనుభవించాల్సి వస్తుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం కోసం కృత్రిమ లూబ్రికెంట్స్‌ను వాడుతుంటారు. కానీ అది ప్రమాదకరమని గైనకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. నిపుణులు వాడకూడదంటున్న ఆ ఆర్టిఫిషియల్ లూబ్రికేంట్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పెట్రోలియం జెల్లీ**

సాధారణంగా చాలామంది దంపతులు శృంగార సమయంలో నొప్పిగా ఉంటుందని ఉపశమనం కోసం పెట్రోలియం జెల్లీని వినియోగిస్తుంటారు. అయితే, ఇలా చేయడం కరెక్టు కాదంటున్నారు వైద్య నిపుణులు. పెట్రోలియం జెల్లీవల్ల స్త్రీల జననావయవాల్లో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని, ఇది రకరకాల సుఖ వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**జారుడు పదార్థాలు**

మరి కొంత మంది మీగడ లాంటి జారుడు పదార్థాలను కృత్రిమ లూబ్రికెంట్స్‌గా ఉపయోగిస్తుంటారు. అలా జారుడు పదార్థాల వినియోగం కూడా ఆరోగ్యానికి అనర్థమేనని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ లూబ్రికెంట్స్‌గా రకరకాల జారుడు పదార్థాలను వినియోగించడంవల్ల స్త్రీ, పురుష జననేంద్రియాల్లో ఇన్‌ఫెక్షన్‌లు సోకుతాయని హెచ్చరికలు చేస్తున్నారు.

**బాడీ లోషన్, ఆలివ్ ఆయిల్**

అదేవిధంగా శృంగార సమయంలో నొప్పి రాకుండా ఉండేందుకు ఇంకొంత మంది మహిళలు కాస్మటిక్ బాడీ లోషన్‌ను కృత్రిమ లూబ్రికెంట్‌గా వాడుతుంటారు. అది కూడా అసహజమైన పద్ధతేనని గైనిక్ నిపుణులు చెబుతున్నారు. మరి కొందరు ఆలివ్ ఆయిల్‌ను ఆర్టిఫిషియల్ లూబ్రికెంట్‌గా వినియోగిస్తారని అది కూడా అంత శ్రేయస్కరం కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఇదీ పరిష్కారం..**

సహజంగా స్త్రీ జననాంగాల్లో విడుదలయ్యే సహజ లూబ్రికెంట్స్‌తోనే శృంగారాన్ని ఎంజాయ్ చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

మోనోపాజ్ దశలో ఉన్న మహిళలు సమస్య పరిష్కారం కోసం లూబ్రికెంట్స్‌గా కండోమ్స్ వాడాలని, వాటిలో ఉండే లేటెక్స్ పదార్థం కృత్రిమ లూబ్రికెంట్‌గా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గర్భనిరోధక నియమాలను పాటించేవారు కూడా జెల్లీలు, లోషన్‌ల జోలికి వెళ్లకుండా కండోమ్స్ వాడటమే ఉత్తమమని సలహా ఇస్తున్నారు.

# బరువు తగ్గాలని అనుకుంటున్నారా.. అయితే ఈ తప్పులు అస్సలు చేయొద్దు!




నేటితరం మహిళల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య.. అధిక బరువు. దీనివెంటే.. కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలూ పలకరిస్తాయి. కాబట్టి, ఎలాగైనా బరువు తగ్గాల్సిందేనని కంకణం కట్టుకుంటారు. ఇక యువతులైతే నాజూగ్గా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా.. 'బరువు'ను కంట్రోల్ చేసేందుకు 'స్ట్రిక్ట్ డైట్' పాటిస్తుంటారు. ప్రతిరోజూ రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు. అయినా.. కొందరుమాత్రం బొద్దుగానే కనిపిస్తుంటారు. ఒళ్లు హూనమయ్యేలా వర్కవుట్స్ చేస్తున్నా.. నోరు కట్టేసుకుని హెల్తీ డైట్ పాటిస్తున్నా.. బరువెందుకు తగ్గడం లేదని బాధ పడుతుంటారు. అయితే, వారికి తెలియకుండానే చేసే కొన్ని తప్పులు.. బరువు తగ్గకుండా చేస్తాయని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి, పునరావృతం కాకుండా చూసుకుంటే.. 'బరువు'ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు.బరువు తగ్గేందుకు భారీ వ్యాయామాలు చేయవద్దనీ, అలా చేయడం వల్ల కండరాలు మరింత బలాన్ని పొందుతాయని చెబుతున్నారు. ఎక్కువ ఒత్తిడికి గురైనా బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇక రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం, అందులోనూ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా బరువు పెరగడానికి కారణం అవుతాయి.ఇక మహిళల్లో అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వారి బరువును ప్రభావితం చేస్తాయని నిపుణుల మాట. ముఖ్యంగా.. ఆడవాళ్లలో హార్మోన్ల అసమతుల్యత వల్ల జీవక్రియలు నెమ్మదించి, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యలు కూడా బరువును పెంచేవే! మెనోపాజ్ సమయంలోనూ కొందరు బరువు పెరుగుతుంటారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనేవారు.. బరువును నియంత్రణలో ఉంచుకోవడం కొంచెం కష్టమే!నిద్రలేమి కూడా బరువు పెరగడానికి ఓ కారణం! రాత్రిపూట ఆరుగంటల కన్నా తక్కువ నిద్రపోయే వారి శరీరంలో.. కొవ్వు ఎక్కువగా పెరిగిపోతుందట. నిద్రలేమి వల్ల శరీరంలో కార్టిసోల్, ఇన్సులిన్ హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయనీ, ఇవి శరీర బరువు పెరిగేలా చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను ఫాలో అయితే.. బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
మంగళవారం
19, ఆగస్టు, 2025

# సూచీలకు భారీ లాభాలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




**ముంబై-నవభూమి:** గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని భారీ లాభాలతో ప్రారంభించాయి. జీఎస్టీలో సంస్కరణలు, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు కూడా కలిసి రావడంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయిగత శుక్రవారం ముగింపు (80, 5979)తో పోల్చుకుంటే సోమవారంవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 1200 పాయింట్లకు పైగా లాభపడి 81,765 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 676 పాయింట్ల లాభంతో 81, 273 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 245 పాయింట్ల లాభంతో 24, 876 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లో మారుతీ సుజుకీ, అశోక్ లేలాండ్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, బ్లూస్టార్ షేర్లు లాభాలను ఆర్జించాయి. గ్లెన్‌మార్క్, సుజ్లాన్ ఎనర్జీ, కల్యాణ్ జువెల్లర్స్, భెల్, టొరెంట్ పవర్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 608 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 393

## సామాన్యులకు కేంద్రం మరో కానుక.. వాటిపై 'జీఎస్టీ' పూర్తిగా తొలగింపు..




**న్యూఢిల్లీ-నవభూమి:** సామాన్య, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా వస్తు సేవల పన్ను ( జీఎస్టీ)లో సంస్కరణలు చేస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. జీఎస్టీలో కేవలం రెండు శ్లాబులే ఉంటాయని, 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ ఇటీవలే ప్రకటించింది. దీంతో చాలా నిత్యావసర వస్తువుల ధరలు దిగిరానున్నాయి. కార్లు, బైకుల ధరలు సైతం తగ్గుతాయని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పుడు మరో శుభవార్త చెప్పేందుకు కేంద్రం సిద్ధమవుతోందట. సామాన్యులు ఇన్సూరెన్స్‌కు దూరం కాకూడదన్న కారణంతో ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం లేదా జీరోకు చేయడంపై కేంద్రం పరిశీలిస్తున్నట్లు రాయిటర్స్ రిపోర్ట్ తెలిపింది. జీఎస్టీ సంస్కరణలు 2.0లో ఈ ప్రతిపాదన ఉంటుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రజలు, వ్యాపారాలపై భారాన్ని తగ్గించి పరోక్ష పన్ను వ్యవస్థను సులభతరం చేయడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నాయి. ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం వంటివి చేయవచ్చన్న వార్తల నేపథ్యంలో ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో బీమా రంగ కంపెనీల స్టాక్స్ 5 శాతం వరకు పెరిగాయి. ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని తగ్గించడంతో పాటుగా గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ విధానాన్ని పూర్తిగా మార్చాలని కేంద్రం ప్రతిపాదించింది. కొత్త జీఎస్టీ విధానంలో రెండు ప్రధాన పన్ను శ్లాబులు 5 శాతం, 18 శాతం మాత్రమే ఉండనున్నాయని తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో 40 శాతం పన్ను శ్లాబ్ కొత్తగా తీసుకురానున్నారట. విలాసవంతమైన వస్తువులు, పొగాకు, ఆల్కాహాల్ వంటి వాటిపై ఈ 40 శాతం జీఎస్టీ విధించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ప్రస్తుతం అమలులో ఉన్న 12 శాతం, 28 శాతం జీఎస్టీ శ్లాబులను పూర్తిగా తొలగించనున్నారు. అత్యవసరమైన వస్తువులైన ఆహారం, ఔషధాలు, ఔషధ పరికరాలు, విద్యా సంబంధ ఉత్పత్తులు సహా నిత్యావసరాలైన టూత్ బ్రష్‌లు, హెయిర్ ఆయిల్ వంటి వాటిపై పూర్తిగా జీఎస్టీ ఎత్తివేయడం లేదా 5 శాతం ట్యాక్స్ శ్లాబులో కొనసాగించడం చేయవచ్చని తెలుస్తోంది. మధ్య తరగతి కన్జూమర్ గూడ్స్ అయిన టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు వంటివి 18 శాతం శ్లాబులోకి రానున్నాయి. ఆటోమొబైల్, హ్యాండి క్రాఫ్ట్స్, వ్యవసాయ ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎరువులు, పునరుత్పాదక ఇంధన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని కేంద్రం చెబుతోంది.

## నెలకు రూ.5000 'పీఎఫ్' పొదుపుతో.. చేతికి రూ.3.5 కోట్లు.. ఎలాగో తెలుసుకోండి?




**న్యూఢిల్లీ-నవభూమి:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఒక రిటైర్మెంట్ సేవింగ్స్ స్కీమ్. దీనిని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నిర్వహిస్తుంది. ఈ స్కీమ్ కింద ఉద్యోగులు తమ బేసిక్ శాలరీలో 12 శాతం, కంపెనీ యాజమాన్యం 3.67 శాతం చొప్పున జమ చేస్తుంటాయి. తొలుత ఈ డబ్బు చాలా తక్కువ అనిపించచ్చు. అయితే, అదే పదవీ విరమణ నాటికి పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడేలా చేస్తుంది. ఈపీఎఫ్ అనేది ఇతర సేవింగ్స్, రిటైర్మెంట్ ఫండ్ పథకాలైన నేషనల్ పెన్షన్ సిస్టమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్లకు భిన్నంగా ఉంటుంది. పీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి సౌకర్యవంతమైన పెట్టుబడి అవకాశాలను కల్పిస్తాయి. అయితే, ఈపీఎఫ్ అనేది తప్పనిసరి కంట్రిబ్యూషన్ చేయాల్సిన స్కీమ్. దీంతో ఆటోమేటిక్‌గా పెట్టుబడి క్రమశిక్షణను అలవరుస్తుంది. ఈపీఎఫ్‌లో స్థిరమైన వడ్డీ రేటు లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీనిని నిర్ణయిస్తుంది. అలాగే ఇందులో పెన్షన్, ఇన్సూరెన్స్ కవరేజీ వంటి అదనపు బెనిఫిట్స్ లభిస్తాయి. ఈపీఎఫ్ రూల్స్ ప్రకారం ఉద్యోగి తన మూల వేతనంలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేయాలి. అలాగే కంపెనీ యాజమాన్యం సైతం 12 శాతం జమ చేస్తుంది. అయితే, అందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ )కి వెళుంది. మిగిలిన 3.67 శాతం పీఎఫ్ ఖాతాలో జమ అవుతుంది. ఈపీఎఫ్‌ఓలో పెన్షన్ లభిస్తుంది. ప్రస్తుతం ఇందులో 8.25 శాతం వడ్డీ లభిస్తోంది. రూ.5 వేల పొదుపుతో రూ.3.5 కోట్లు ఎలా? ఒక ఉదాహరణ ద్వారా దీనిని అర్థం చేసుకుందాం. ఒక ఉద్యోగి తన నెలవారీ జీతం రూ.64 వేలుగా ఉందని అనుకుందాం. అందులో మూల వేతనం రూ.31,900, హెచ్‌ఆర్‌ఏ రూ.15,950 (బేసిక్ శాలరీలో 50 శాతం), ఇతర అలవెన్సులు రూ.16,150గా ఉన్నాయి అనుకుందాం. అప్పుడు ఉద్యోగి ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 శాతం అంటే నెలకు రూ.3828, కంపెనీ యాజమాన్యం చెల్లించే 3.67 శాతం అంటే రూ.1172 అవుతుంది. మొత్తంగా రూ. 5 వేలు ఈపీఎఫ్ అకౌంట్లో ప్రతి నెల జమ అవుతాయి. సదరు వ్యక్తి 25 ఏళ్ల వయసులో ఉద్యోగంలో చేరి పీఎఫ్ ఖాతాకు క్రమం తప్పకుండా కంట్రిబ్యూట్ చేస్తున్నారు అనుకుందాం. 58 సంవత్సరాలకు పదవీ విరమణ చెందుతాడు అనుకుంటే 33 ఏళ్ల పాటు పీఎఫ్ ఖాతలో పొదుపు చేయాల్సి ఉంటుంది. అతని శాలరీ ప్రతి ఏడాది 10 శాతం చొప్పున పెరుగుతుందని అనుకుంటే అప్పుడు ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ సైతం పెరుగుతుంది. దానిపై 8.25 శాతం వడ్డీ కొనసాగితే అతని రిటైర్మెంట్ (58 ఏళ్ల వయసు) నాటికి చేతికి రూ.3.5 కోట్లు అందుకునే అవకాశం ఉంటుంది. అప్పటి వరకు అతని పెట్టుబడి మొత్తం రూ.1.33 కోట్లు మాత్రమే. అంటే వడ్డీగానే రూ.2.20 కోట్ల వరకు అందుతాయి.

# 'జెన్ ఎస్ లైఫ్' సమర్పిస్తున్న 'రియల్ హీరోస్'

## భారతదేశపు విశ్రాంత సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులకు శక్తివంతమైన స్వాతంత్ర్య దినోత్సవ గౌరవాన్ని అర్పిస్తోంది



**ముంబై-నవభూమి:** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, సీనియర్ సిటిజన్లకు అంకితమైన, భారతదేశపు మొట్టమొదటి జీవనశైలి యాప్ జెన్ ఎస్ లైఫ్ 'రియల్ హీరోస్'ను సగర్వంగా సమర్పిస్తోంది. దేశ సాయుధ దళాలలో సేవలు అందించి పదవీ విరమణ చేసిన అనుభవజ్ఞులు, స్వాతంత్ర్య సమరయోధుల అసాధారణ గాథలను తెరపైకి తీసుకువచ్చే హృదయస్పర్శి చిత్రాన్ని ప్రదర్శిస్తోంది. రియల్ హీరోస్ అనేది భారతదేశపు గొప్ప తరపు ధైర్యం, త్యాగం, అచంచలమైన దేశభక్తికి ఒక సినిమాటిక్ నివాళి. వాస్తవ గాథల స్ఫూర్తితో రూపొందించిన శక్తివంతమైన కథనం ద్వారా, ఈ చిత్రం దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని రూపొందించడంలో, భవిష్యత్తులో తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంలో సహాయపడిన వారి జీవితాన్ని మరింత చేరువగా చూపిస్తుంది. జనరల్ ఎస్ లైఫ్ వ్యవస్థాపకురాలు మీనాక్షి మీనన్ మాట్లాడుతూ, "మన సీనియర్లు భారతదేశ వారసత్వానికి సజీవ సంరక్షకులు. "రియల్ హీరోస్" ద్వారా మేము వారి దేశ సేవను మాత్రమే కాకుండా వారి శాశ్వత స్ఫూర్తిని కూడా గౌరవిస్తాము. వీరి జీవన వాస్తవ గాథలు నిలిచి ఉన్న మన స్వేచ్ఛ పునాదులను గుర్తుంచుకునేందుకు ఒక గౌరవం పిలుపు. ఈ స్వరాలు కాలక్రమేణా దూరం కాకుండా చూసుకోవడం మన బాధ్యత. ఈ చిత్రం దేశ ప్రజల్లో స్పందన తీసుకువచ్చి, మన భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేసిన వారి పట్ల లోతైన ప్రశంసలను రేకెత్తిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని ధీమా వ్యక్తం చేశారు. ప్రఖ్యాత నిర్మాత/దర్శకుడు, బెస్ట్ సెల్లింగ్ రచయిత అనిర్బన్ భట్టాచార్య దర్శకత్వం వహించిన ఈ చలనచిత్రం ఆగస్టు 15, 2025న ఉదయం 11 గంటలకు సోనీ లివ్ అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో ప్రత్యేకంగా ప్రసారం అవుతుంది. ఈ చిత్రం జాతీయ చిహ్నాల స్వరాలను ఒకచోట చేర్చింది- వారి ధైర్యం, నమ్మకాలు స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆధునిక సైనిక కార్యకలాపాల వరకు భారతదేశం ప్రయాణాన్ని రూపొందించిన వీరులు. వారి కథలు తరతరాలు నిలిచి ఉంటాయి. ఇవి విధి, ఓర్పు , దేశం పట్ల అచంచలమైన ప్రేమ అనే అంశంతో ముడిపడి ఉన్నాయి. చారిత్రాత్మక ఆపరేషన్ మేఘదూత్ సమయంలో దళాలకు నాయకత్వం వహించిన లెఫ్టినెంట్ జనరల్ సంజయ్ కులకర్ణి మాట్లాడుతూ: "అత్యంత కఠినమైన పోస్టింగ్‌లలో సియాచిన్ ఒకటి. మా హెలికాప్టర్ బిలాఫొండ్ హిమానీనదం పైన తిరుగుతున్న క్షణం నాకు ఇప్పటికీ గుర్తుంది. నేను శత్రువు హెలికాప్టర్‌లో ఉన్న పాకిస్తాన్ పైలట్‌తో చూపులు కలిపాను! 'నామ్ నమక్ నిషాన్' నినాదంతో దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసేందుకు విలువైన పిలుపుతో, మన గొప్ప సైనికులను గౌరవిస్తున్నందుకు జనరల్ ఎస్, భట్టాచార్యలు చేస్తున్న ఈ చక్కని ప్రయత్నాన్ని నేను అభినందించి, ప్రశంసిస్తున్నాను" అని తెలిపారు. అదే విధంగా 1994లో మణిపూర్‌లో జరిగిన ఆపరేషన్ సందర్భంలోని ఘటనలను, మానవత్వానికి సంబంధించిన క్షణాలను కల్నల్ డీపీకే పిళ్లే (శౌర్య చక్ర) గుర్తుచేసుకున్నారు: "మణిపూర్ యుద్ధ గందరగోళంలో, సైనిక సేవ నిజమైన అర్థాన్ని నేను అర్థం చేసుకున్నాను: హంతకునిగా కాకుండా, రక్షకుడిగా ఉండటాన్ని తెలుసుకున్నాను. ఛాతీలో కాల్చి చంపినప్పుడు, ఆపరేషన్ రక్షక్ సమయంలో నా కాలు విరిగినప్పుడు, హెలికాప్టర్‌లో ముందుగా గాయపడిన ఇద్దరు పిల్లలను ముందుగా రక్షించిన అనంతరమే నన్ను తరలించాలని సూచించానని" గుర్తు చేసుకున్నారు. అలాగే, 1971 ఇండో-పాక్ యుద్ధంలో తీవ్ర గాయాల పాలైన కల్నల్ జస్బీర్ సింగ్ తన అనుభవాన్ని ఇలా గుర్తు చేసుకున్నారు: "ఒక అవయవాన్ని కోల్పోవడం నా జీవిత కథకు ముగింపు కాదు. అది లోతైన అవగాహనకు నాంది- దేశ సేవ యుద్ధభూమి దాటి కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో జైలు పాలైన 101 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ జి.జి. పారిఖ్ ఒక శక్తివంతమైన జ్ఞాపకాన్ని గుర్తు చేశారు: "మేము ఆయుధాలతో కాదు, మనస్సాక్షితో ప్రతిఘటించాము. మమ్మల్ని కారాగారంలో పెట్టారు. కానీ, ఎప్పుడూ నిశ్శబ్దంగా లేము. నేడు, మన స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్వచించిన నైతిక దృఢ నిశ్చయం నిశ్శబ్దానికి ఉన్న బలాన్ని మనం గుర్తుచేసుకోవాలి" అని సూచించారు. అలాగే, 1965 హాజీ పిర్ యుద్ధంలో కీలక వ్యక్తి బ్రిగేడియర్ షంషేర్ సింగ్ ఇలా అన్నారు: "హాజీ పిర్ కేవలం సైనిక లక్ష్యం కన్నా ఎక్కువ- ఇది మా దృఢ సంకల్పానికి చిహ్నం. మేము చెడు జరిగినా తట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నాము. అయినప్పటికీ స్పష్టతతో, ధైర్యంతో ముందుకు నడిచాము" అని తెలిపారు. ఒడిశాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు గౌర్ హరి దాస్ తన వ్యక్తిగత పోరాటాన్ని ఇలా వివరించారు:"నేను భారతదేశ స్వాతంత్ర్యం కోసం, ఆపై గుర్తింపు కోసం పోరాడాను. అధికార యంత్రాంగం దానిని ఆలస్యం చేసి ఉండవచ్చు. కానీ నా సంకల్పం అచంచలమైనది. నా వాస్తవాన్ని అంగీకరించాలని నేను కోరుకున్నాను" అని తెలిపారు. అలాగే, 1971 బసంతార్ యుద్ధంలో వీరుడు లెఫ్టినెంట్ కల్నల్ బి.టి.పండిట్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు: "ట్యాంకుపై శత్రువు కాల్పులకు దిగినప్పుడు, నేను మనుగడ గురించి ఆలోచించడం లేదు- నేను దేశం గురించి మాత్రమే ఆలోచించాను. ఆ క్షణాల్లో, లక్ష్యం మాత్రమే నా కళ్లముందు ఉంది" అని తెలిపారు.

అదే విధంగా, 1971లో చిట్టగాంగ్ ఆపరేషన్ సమయంలో శత్రు భూభాగంలోకి చొరబడిన కమోడోర్ మెడియోమా భాదా తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు: "54 ఏళ్ల అనంతరం, సీహాక్ టేకాఫ్ చేయడానికి ముందు నేను చేసిన ముఖ్యమైన పనులను నేను ఇప్పటికీ గుర్తుంచుకుంటాను..." అని చెబుతూ, తాను అసలు ఐఎన్ఎస్ విక్రాంత్‌లో సీహాక్ కాక్‌పిట్‌లోకి తిరిగి చేరుకుని వరుస ఆదేశాలను అమలు చేసిన విధానాన్ని వివరించారు. రియల్ హీరోస్ డైరెక్టర్, నిర్మాత, గతంలో సావధాన్ ఇండియా అనే మైలురాయిలా నిలిచే షోను సృష్టించి, నిర్మించారు. పలు నాన్-ఫిక్షన్ బెస్ట్ సెల్లర్‌లను రచించిన అనిర్బన్ భట్టాచార్య ఇలా వ్యాఖ్యానించారు: "ఈ చిత్రాన్ని తెరకెక్కించడం నా జీవితంలో అత్యంత వినయపూర్వకమైన ప్రయాణాలలో ఒకటి. ఇవి కేవలం యుద్ధ కథలు కాదు - అవి విధేయత, నష్టం, స్థితిస్థాపకత, దేశభక్తిని సగర్వంగా చాటే మానవ గాథలు. అవి జాతీయ స్పృహలో తీర్చిదిద్దడానికి అర్హమైనవి. ఈ చిత్రం వారి త్యాగాలను గౌరవించడమే కాకుండా యువ తరంలో విధిని, కృతజ్ఞతా భావాన్ని కూడా ప్రేరేపిస్తుందని నేను ఆశిస్తున్నాను.

జీవన చరిత్ర మసకబారకముందే దానిని కాపాడుకోవడానికి ఇది మా చిన్న ప్రయత్నం" అని వివరించారు.

## నారాయణ సేవా సంస్థాన్ ఉచిత శిబిరంలో 783 మంది వికలాంగులకు ఉద్దేశపూర్వక జీవితంతో సాధికారత







**హైదరాబాద్-నవభూమి:** మానవతా సేవ వికలాంగుల సాధికారతకు అంకితమైన నారాయణ సేవా సంస్థాన్, హైదరాబాద్‌లోని చంపాపేటలోని మినర్వా గార్డెన్స్‌లో నారాయణ్ లింబ్ కాలిపర్ ఫిట్‌మెంట్ శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో, తెలంగాణ, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి 783 మంది వికలాంగులకు 851 కృత్రిమ అవయవాలు కాలిపర్లు ఉచితంగా అందించబడ్డాయి. రాష్ట్ర సంత పూజ్య లలిత్‌ప్రభ్ సాగర్ జీ మహారాజ్ సా పూజ్య ఆచార్య భక్తి రత్న సురేశ్వర్ జీ మహారాజ్ సా ఆశీస్సులతో శిబిరం ప్రారంభించబడింది. వారి ఆధ్యాత్మిక ప్రసంగంలో, గౌరవనీయులైన సాధువులు ఇలా అన్నారు, "నారాయణ సేవా సంస్థాన్ వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందించడమే కాకుండా వారి కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని కూడా పునరుజ్జీవింపజేస్తోంది." వారు వ్యవస్థాపకుడు శ్రీ కైలాష్ మానవ్, అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ సంస్థాన్ యొక్క అంకితభావంతో ఉన్న స్వచ్ఛంద సేవకులను హృదయపూర్వకంగా ప్రశంసించారు. దీపం వెలిగించే కార్యక్రమంలో, జోన్ అధ్యక్షుడు చతుర్వేది వుటుకూరు, బంజారా అధ్యక్షుడు సురేష్ మలాని, ముంబై బ్రాంచ్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, పిరమిడ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు - మాధవి దంతారిక, భాస్కర్ వేణుగోపాల్, పోషకులు అల్కా అభయ్ చౌదరి, ఖుషి అధ్యక్షురాలు మంజుల కళ్యాణ్, అలాగే సంస్థాన్ డైరెక్టర్ వందన అగర్వాల్, ట్రస్టీలు దేవేంద్ర చౌబిసా, భగవాన్ ప్రసాద్ గౌర్, రోహిత్ తివారీ ఆశ్రమ ఇంచార్జ్ మహేంద్ర సింగ్ రావత్ పాల్గొన్నారు. అతిథులందరూ లబ్ధిదారులతో సంభాషించారు, వారి వ్యక్తిగత కథలను విన్నారు కృత్రిమ అవయవాల ఉపయోగంపై సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణ తర్వాత, లబ్ధిదారులు బ్యాడ్మింటన్ ఫుట్‌బాల్ వంటి క్రీడలలో కూడా పాల్గొన్నారు. "ఏప్రిల్‌లో జరిగిన ఎంపిక శిబిరానికి హాజరైన 1,100 మంది రోగులలో 783 మంది వికలాంగులను ఎంపిక చేశారు. ఈరోజు వారందరికీ అధునాతన జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన నారాయణ్ లింబ్స్ కాలిపర్స్ లభించాయి స్వావలంబన వైపు కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాయి" అని సంస్థాన్ డైరెక్టర్ వందన అగర్వాల్ పంచుకున్నారు. కార్యక్రమంలో, లబ్ధిదారులు తమ కొత్త కృత్రిమ అవయవాలను ధరించి గర్వంగా పరేడ్ చేశారు. వైద్యులు వారికి నడక పద్ధతులపై శిక్షణతో పాటు సరైన సంరక్షణ నిర్వహణపై మార్గదర్శకత్వం అందించారు. సంస్థాన్ నుండి 70 మంది సభ్యుల బృందం, కాగ్నిజెంట్ కంపెనీ నుండి 70 మంది వాలంటీర్లతో కలిసి శిబిరంలో తమ సేవలను అందించారు. రోగులు వారి కుటుంబాలకు రోజంతా ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. దేవేంద్ర చౌబిసా కృతజ్ఞతలు తెలిపారు, ఈవెంట్ సమన్వయాన్ని మహిమ్ జైన్ నిర్వహించారు. సంస్థాన్ సేవలు - 1985లో స్థాపించబడిన నారాయణ్ సేవా సంస్థాన్ ఇప్పటివరకు 40,000 కంటే ఎక్కువ కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించింది.

వ్యవస్థాపకుడు శ్రీ కైలాష్ మానవ్ తన మానవతా సేవలకు పద్మశ్రీ అవార్డుతో సత్కరించబడ్డారు ఇటీవల ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ చేత కమ్యూనిటీ సర్వీస్ సోషల్ లిఫ్ట్‌మెంట్ అవార్డుతో సత్కరించబడ్డారు. సంస్థాన్ అధ్యక్షుడు శ్రీ ప్రశాంత్ అగర్వాల్‌ను 2023లో భారత రాష్ట్రపతి కూడా ప్రదానం చేశారు.

## ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులు తీసుకోవచ్చు? మీ పేరిట ఎన్ని ఉన్నాయి.. తెలుసుకోండిలా..!



**న్యూఢిల్లీ-నవభూమి:** మొబైల్ ఫోన్ లేని వారు కనిపించడం చాలా అరుదుగా మారిపోయింది. కొందరు రెండు, మూడు ఫోన్లు సైతం వినియోగిస్తున్నారు. డ్యూయల్ సిమ్ కార్డులు వాడుతుంటారు. అలా ఒకటికి మించి సిమ్ కార్డులు తీసుకుంటారు. కొన్నిసార్లు నంబర్లను మార్చేస్తుంటారు. పాత నంబర్ తీసేసి కొత్తది కొనుగోలు చేస్తారు. పాత సిమ్ కార్డును బ్లాక్ చేయడం మర్చిపోతుంటారు. మరి ఇలా ఎన్నిసార్లైనా సిమ్ కార్డులు తీసుకోవచ్చా? ఒక వ్యక్తికి ఎన్ని సిమ్ కార్డులు ఇస్తారు? మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయి? ఎవరైనా మీకు తెలియకుండా మీ ఆధార్ నంబర్‌తో సిమ్ కార్డు తీసుకుంటే ఎలా తెలుసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం. టెలికాం సంస్థలు సిమ్ కార్డులను ఉచితంగానే ఇస్తున్నాయి. వాటిపై ఒక నెల, మూడు నెలల వరకు ఉచిత రీఛార్జ్ ఆఫర్లు, డేటా ఆఫర్లు ఇస్తుంటాయి. ఇలా చేయడం వల్ల కొందరు ఆఫర్ల కోసమే సిమ్ తీసుకుంటారు. ఆ తర్వాత పక్కన పడేస్తారు. వాటిని బ్లాక్ చేయకుండా పక్కన పెట్టేసిన కొన్ని సందర్భంల్లో సైబర్ మోసగాళ్ల చేతిలోకి వెళ్తుంటాయి. కొందరు మనకు తెలియకుండానే మన పేరిట కొత్త సిమ్ తీసుకుంటారు. ఆధార్ కార్డును దుర్వినియోగం చేసి సిమ్ తీసుకుంటారు. స్విమ్ స్వాప్ వల్ల నేరాలు పెరుగుతున్నాయి. దీంతో సిమ్ కార్డుల జారీ రూల్స్ మార్చింది టెలికాం రెగ్యులేటరీ సంస్థ. ఒక వ్యక్తి తన ఆధార్ కార్డుతో 9 వరకు సిమ్ కార్డులు మాత్రమే తీసుకోవచ్చు. అంతకు మించి తీసుకునేందుకు వీలు లేదు. మరి మీ పేరిట ఎన్ని ఉన్నాయి తెలుసుకోవడం ఎలా?


మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు తీసుకున్నారు అనేది తెలుసుకోవచ్చు. టెలికాం అనలిటిక్స్ ఫర్ ఫ్రాడ్ మేనేజ్మెంట్ అండ్ కన్జూమర్ ప్రొటెక్షన్ అనే వెబ్‌సైట్ అందుబాటులోకి తెచ్చింది డాట్. దీని ద్వారా మీ ఆధార్ ద్వారా ఎన్ని సిమ్ కార్డులు జారీ అయ్యాయి అనేది ఈజీగా తెలుసుకోవచ్చు. అలాగే మీ ఫోన్ ఎవరైనా చోరీ చేసినా, పోగొట్టుకున్నా మీ సిమ్ కార్డులను బ్లాక్ చేయవచ్చు. ఇందుకోసం మీరు డాట్ తీసుకొచ్చిన అధికారిక వెబ్‌సైట్ %ఝుఅఎఝ్ఞుతీఝుయిఝుర్‌ష్ట్రఱ% లోకి లాగిన్ కావాల్సి ఉంటుంది. అందులో Citizen Centric Services%అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. అందులో నో యువర్ మొబైల్ కనెక్షన్స్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మీ మొబైల్ నంబర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాగానే మీ ఫోన్ కు ఓటీపీ వస్తుంది. మీకు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేయగా మీ పేరుపై ఎన్ని ఫోన్ నంబర్లు ఉంటే అన్నింటి వివరాలు కనబడతాయి. అందులో ఉన్నవి అన్ని మీరు ఉపయోగిస్తున్నవేనా? లేదా అనేది నిర్ధరించుకోవాలి. ఒక వేళ మీరు వినియోగించని నంబర్లు కనిపిస్తే అక్కడే బ్లాక్ అని కనిపిస్తుంది దానిపై క్లిక్ చేసి ఆయా నంబర్లను బ్లాక్ చేయవచ్చు.

## ఫాక్స్‌కాన్ బెంగళూరు ప్లాంట్‌లో ఐఫోన్ 17 ఉత్పత్తి షురూ

**న్యూఢిల్లీ-నవభూమి:** తైవాన్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్.. యాపిల్ ఐఫోన్స్ అసెంబ్లింగ్ కోసం భారత్‌లో అతిపెద్ద యూనిట్‌ను ప్రారంభించింది. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో త్వరలో మార్కెట్లోకి విడుదల చేయనున్న ఐఫోన్ 17 అసెంబ్లింగ్ ప్రారంభించినట్లు సమాచారం. అయితే యాపిల్ కంపెనీ, ఫాక్స్‌కాన్ గానీ దీనిపై అధికారికంగా నోరు మెదపడం లేదు. ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం ఫాక్స్‌కాన్ 280 కోట్ల డాలర్లు (సుమారు రూ.25,000 కోట్లు) ఖర్చు చేసింది. ఐఫోన్స్ అసెంబ్లింగ్ కోసం చైనా వెలుపల ఫాక్స్‌కాన్ ఏర్పాటు చేసిన అతిపెద్ద ప్లాంటు ఇదేనని భావిస్తున్నారు. చెన్నై సమీపంలోని శ్రీపెరంబుదూర్ వద్ద ఏర్పాటు చేసిన యూనిట్‌లోనూ ఫాక్స్‌కాన్ ఐఫోన్ 17ను అసెంబ్లింగ్ చేస్తోంది. ఐఫోన్ 17ను యాపిల్ సెప్టెంబరులో మార్కెట్లోకి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

## భారతదేశంలో మొట్టమొదటి పెయింట్ ప్రామిస్‌ను పరిచయం చేస్తున్న బిర్లా ఓపస్ పెయింట్స్

న్యూఢిల్లీ-నవభూమి:




అలంకార పెయింట్స్ రంగంలో పొందిన గణనీయమైన గుర్తింపునకు అనుగుణంగా, ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌కు చెందిన బిర్లా ఓపస్ పెయింట్స్, నేడు తన తాజా క్యాంపెయిన్- 'బిర్లా ఓపస్ అష్యూరెన్స్' విడుదల చేశామని వెల్లడించింది. భారతీయ పెయింట్ పరిశ్రమలో వినూత్న హామీగా, ఈ ప్రయత్నం ద్వారా, బిర్లా ఓపస్ పెయింట్స్ తన అధునాతన ఉత్పత్తి నాణ్యతపై, అసాధారణమైన వినియోగదారుని సంతృప్తి పట్ల తన నిబద్ధతపై అచంచల విశ్వాసాన్ని చాటి చెబుతుంది. బ్రాండ్ చిత్రాలు ప్రత్యేకమైన 'బిర్లా ఓపస్ అష్యూరెన్స్' ప్రతిపాదనను ఆకర్షణీయమైన రీతిలో హైలైట్ చేస్తాయి. ఇక్కడ బిర్లా ఓపస్ పెయింట్స్ పెయింటింగ్ సేవను పూర్తిగా ఉచితంగా తిరిగి అందించేందుకు కట్టుబడి ఉంటుంది. ఒక ఏడాది రీ-పెయింటింగ్ వారంటీని అన్ని వాతావరణ పరిస్థితులను కవర్ చేసేలా ఆలోచనాత్మకంగా దీన్ని రూపొందించారు. గోడలు నాలుగు సీజన్లలో పరీక్షలకు తట్టుకుని నిలబడ్డాయని నిర్ధారిస్తుంది. బిర్లా ఓపస్ అస్యూరెన్స్ అనేది ప్రస్తుత ఉత్పత్తి వారంటీకి అదనంగా ఇస్తున్న అదనపు హామీ. ఈ వాణిజ్య ప్రచారంలో ఆకర్షణీయమైన బ్రాండ్ అంబాసిడర్లు విక్కీ కౌశల్, రష్మిక మందన్న ఉన్నారు. వారు బిర్లా ఓపస్ పెయింట్స్‌తో తమ విజయవంతమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ టెలివిజన్ వాణిజ్య చిత్ర ప్రచారంలో రణవీర్ షోరే, మురళి శర్మ, సీమా పహ్వా జావేద్ జాఫ్రి వంటి ప్రతిభావంతులైన తారాగణం కూడా ప్రత్యేక చిత్రాలలో కనిపిస్తారు. ఇందులో విక్కీ, రష్మిక వివిధ రూపాలను ధరించి బ్రాండ్ వాగ్దానాన్ని తెలియజేస్తారు. అదే సమయంలో సృజనాత్మక అంతరాయ ప్రకటన శైలిలో బిర్లా ఓపస్ పెయింట్ ఉత్పత్తులను సిఫార్సు చేసినందుకు డిజైన్, నిర్మాణ సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఈ క్యాంపెయిన్ ద్వారా, బిర్లా ఓపస్ పెయింట్స్ అధునాతన ఉత్పత్తులతో నిజంగా విశ్వసనీయ బ్రాండ్‌గా తనను తాను మరింతగా లోతుగా వేళ్లూనుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.

ఈ క్యాంపెయిన్ గురించి బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే మాట్లాడుతూ, "మా 'బిర్లా ఓపస్ అస్యూరెన్స్' హామీ మా ఉత్పత్తుల అసాధారణ నాణ్యత, పనితీరుపై మా లోతైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇళ్లకు రంగులు వేయడం వినియోగదారులకు ఒక ముఖ్యమైన నిర్ణయం అని మేము అర్థం చేసుకున్నాము. 'బిర్లా ఓపస్ అస్యూరెన్స్' వారికి పూర్తి మనశ్శాంతిని అందించే మా మార్గం. ఇది నిజంగా వినియోగదారు-కేంద్రీకృత బ్రాండ్‌గా ఉండటానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది" అని తెలిపారు. బిర్లా ఓపస్ పెయింట్స్ మార్కెటింగ్ హెడ్ ఇంద్రప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "మేము మా కమ్యూనికేషన్ ప్రయాణంలో ముందుకు సాగుతూ, 'బిర్లా ఓపస్ అస్యూరెన్స్'ను ఆవిష్కరించాము. ఇది మా ఉత్పత్తుల నాణ్యతపై విశ్వాసానికి ధైర్యమైన ప్రకటన. ఈ వాణిజ్య చిత్రాలు హాస్యం, భరోసా మధ్య పరిపూర్ణ సమతుల్యతను కలిగి ఉంటాయి. విక్కీ, రష్మిక విభిన్న రూపాల్లో, పరిస్థితులలో వారి ఆకర్షణను చూపిస్తారు.

